

సేంద్రియ సాగుకు సమాయత్తం!

తక్కువ పెట్టుబడి.. నాణ్యమైన దిగుబడే లక్ష్యం

ఎరువులు, పురుగు మందులు వాడకుండా పంటల సాగు

- జిల్లాలోని 141 పంచాయతీల్లో అమలుకు సన్నాహాలు
- ఈ ఏడాది 59,206 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయానికి కార్యాచరణ
- జూన్ నుంచి ప్రయోగాత్మకంగా అమలు

రసాయనిక ఎరువులు వినియోగానికి దూరంగా సేంద్రియ పద్ధతిలో పంటల సాగు చేపట్టేలా వ్యవసాయ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని 141 పంచాయతీల్లో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు .59,206 ఎకరాల్లో సాగుకు రైతులను సమాయత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో ఈ ఏడాది తొలి విడతగా 141 గ్రామ పంచాయతీల్లో 59,206 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు ప్రణాళికను అధికారులు రూపొందించారు. గత నెల రోజులుగా ఈ అంశంపై ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహనా సదస్సులను వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్నారు. సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గే విధానం, నాణ్యమైన ఉత్పత్తులకు లభించే అదనపు ఆదాయం, మార్కెటింగ్ సౌకర్యాలు తదితర అంశాలను వివరించి ఈ సంవత్సరం ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా సేంద్రియ పద్ధతిలో వరి సాగు చేసేలా రైతులను చైతన్యవంతం చేస్తున్నారు. దీంతో పాటు 890 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగును విస్తరింపజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉద్యాన పంటల సాగులో 100 హెక్టార్లలో పండ్ల జాతి మొక్కల పెంపకం, 50 హెక్టార్లలో కూరగాయలు, పూలసాగు, 690 హెక్టార్లలో వివిధ రకాల తోటలు, 50 హెక్టార్లలో సుగంధ ద్రవ్య మొక్కల సాగుకు ప్రణాళికను రూపొందించారు. వచ్చే నెలలో రైతులు, డ్వాక్రా మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించనున్నారు. జూన్‌నుంచి సేంద్రియ వ్యవసాయ ప్రక్రియ ప్రారంభించనున్నారు.



ఘంటసాల మండలం ఘంటసాలలో సేంద్రియ వ్యవసాయం, భూసారం పెంపుదలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

32 రకాల విత్తనాలు చల్లితే..

భూసారాన్ని పెంచేందుకు ఇప్పటి వరకు జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలను మాత్రమే వ్యవసాయశాఖ సిఫార్సు చేసేది. ఈ ఏడాది నుంచి భూసారాన్ని మరింతగా పెంచేందుకు ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా 32 రకాల విత్తనాలను పొలంలో చల్లాలని చెబుతున్నారు. పప్పుజాతి గింజలు, నూనె గింజలు, పూల జాతి, సుగంధ ద్రవ్యాలు, చిరు ధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులకు సంబంధించి విత్తనాలను ఎకరానికి ఎంత చల్లాలనే అంశంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మినుము, పెసర, బొబ్బర్లు, జనుము, జీలుగ, పిల్లిపెసర, గోధుమలు ఒక కేజీ చొప్పున వేసవి దుక్కుల అనంతరం, తొలకరి సమయంలో చల్లాలి. వీటితో పాటు రాగులు, మిగతా 6లో..

తుఫాన్లు, భారీ వర్షాలను తట్టుకునే సామర్థ్యం

జిల్లాలో ఇప్పటికే కొందరు రైతులు తక్కువ మొత్తంలో తిండి గింజల కోసం సేంద్రియ పద్ధతిలో వరి, ఇతర పంటలను సాగు చేస్తున్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన వరిపైరు తుఫాన్లు, భారీ వర్షాలను తట్టుకుని నిలబడే ఉంటోందని ఇటీవల జరిగిన పరిశోధనల్లో తేలింది. నాగాయలంక మండలం తలగడదీవి గ్రామంలో మిచౌంగ్ తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన వరి నేలవాలకుండా నిలబడే ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశీలనలో తేలింది. ఎరువులు అధికంగా వినియోగించిన పొలాలు నేలవాలినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆస్ట్రేలియాకు చెందిన శాస్త్రవేత్త ఫిన్లీ తలగడదీవిలో సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన వరిపైరుపై పరిశోధనలు చేశారని, ఈ పద్ధతిలో సాగు చేసిన వరి పొలంలోని వరి కాండాలు ఇటుకలతో కట్టిన గోడమాదిరిగా పటిష్ఠంగా ఉన్నట్లుగా ఆయన నిర్ధారించారని జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డీఎంవో నాగమల్లేశ్వరి తెలిపారు. ఎరువులు అధికంగా వినియోగించిన వరి పొలంలోని వరి కాండాలు బలహీనంగా ఉన్నట్లు ఆస్ట్రేలియా శాస్త్రవేత్త గుర్తించారని ఆమె వివరించారు.

» పెరగనున్న భూసారం

32 రకాల విత్తనాలను పొలంలో చల్లితే భూసారం పెరగడంతోపాటు ఆకుకూరలు, ఇతరత్రా పంటలు రైతులు ఇంటి అవసరాల కోసం కూడా వాడుకునే అవకాశం ఉంటుందని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి పార్థసారధి తెలిపారు. తొలకరి వర్షాలకు ఈ విత్తనాలు అన్నీ మొలిచి పొలంలో పెరిగితే జీవ వైవిధ్యం వృద్ధి చెందుతుందని, నేలలో సేంద్రియ కర్బనశాతం పెరుగుతుందని చెప్పారు. పొలంలో పెరిగిన వివిధ మొక్కల వేర్లు భూమిలోని సూక్ష్మజీవులకు ఆశ్రయం ఇస్తాయని, వీటి ద్వారా సాగు చేసే పంటలకు కావాల్సిన అన్నిరకాల పోషకాలు లభిస్తాయని వివరించారు. భూసారం పెరగడంతో వరి, ఇతరత్రా ఉద్యానపంటలు తెగుళ్లను తట్టుకుని నిలబడతాయని చెప్పారు. నేల గుల్లబారి, వానపాములు వృద్ధి చెందుతాయన్నారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు వేసవిలో ఈ విత్తనాల సాగు చేయడం వలన పశువులకు మేతగాను ఉపయోగపడుతుందని తెలిపారు.

మంగినపూడిలో బీచ్ ఫెస్టివల్

15 నుంచి మూడు రోజుల పాటు నిర్వహణ

- జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, పడవ పోటీలు
- పారాగ్లైడింగ్, వాటర్ స్పోర్ట్స్..
- ఏర్పాట్లపై అధికారులతో మంత్రి రవీంద్ర సమీక్ష



మంగినపూడి బీచ్‌లో పర్యటిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మంగినపూడి బీచ్‌లో ఈ నెల 15 నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి బీచ్ కబడ్డీ, పడవ పోటీలు, పారాగ్లైండింగ్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ బీచ్ ఫెస్టివల్ ఏర్పాటుపై జాయింట్ కలెక్టరు గీతాంజలి శర్మ, మెప్మాపీడీ సాయిబాబు, ఆర్‌అండ్‌బీ, పంచాయితీరాజ్, రెవెన్యూ, పర్యాటకశాఖ అధికారులతో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం సమీక్షించారు. ప్రస్తుతం బీచ్‌కు వెళ్లే రోడ్డును విస్తరించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, పడవ పోటీలు, పారాగ్లైడింగ్, వాటర్ స్పోర్ట్స్, స్టాల్స్ ఫుడ్ కోర్టుల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు స్థలాలను పరిశీలించారు. మంగినపూడి బీచ్‌కు వచ్చే వాహనాల రాకపోకలకు అనువైన పార్కింగ్‌పై మిగతా 6లో..

ప్రముఖ పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్

ప్రముఖ పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్‌ని అభివృద్ధి చేస్తామని మంత్రి రవీంద్ర తెలిపారు. కోస్తాతీర ప్రాంతంలో పర్యాటకులకు మంగినపూడి బీచ్ అనువైన ప్రాంతమన్నారు. బీచ్‌లో నిర్వహించే ఫెస్టివల్‌లో యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా సాహస ఆటల పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతీయ బీచ్ కబడ్డీ, వాటర్ రైడింగ్, వాటర్ గేమ్స్ ఉంటాయన్నారు. పడవ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు వచ్చే అవకాశం ఉందన్నారు.



గన్నవరం@1మిలియన్

- పది లక్షల మార్కు దాటిన విజయవాడ ఎయిర్‌పోర్టు!
- 13 లక్షల పైగా ప్రయాణికుల చేరవేత
- పెరిగిన విమాన సర్వీసులు
- విజయవాడ నుంచి మొత్తం 50 విమానాల రాకపోకలు


8లో

కొడాలి నాని.. ఇదేం పని!

బండి రామకృష్ణకు సముచిత స్థానం



8లో



విద్యుత్‌శాఖకు దండమూడి శేషగిరిరావు, కాట్రాగడ్డ పద్మజ పేరుతో నగదు చెల్లించినట్టు ఉన్న ఆధారాలు

డబ్బులు కట్టేది లేదు.. ఏం చేస్తారో చేస్కోండి!

- వివాదాస్పదంగా మాజీ మంత్రి కొడాలి నాని తీరు
- నాని వెంచర్‌లో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు
- కూటమి ప్రభుత్వం వచ్చాక.. విద్యుత్ సిబ్బంది బతిమిలాడినా కట్టని డబ్బులు
- చేసేదిలేక విద్యుత్ సిబ్బందే రూ.6 లక్షలు కట్టారు!
- దండమూడి శేషగిరి, కాట్రగడ్డ పద్మజ పేరుతో డబ్బు చెల్లింపు
- జూన్ 10న హడావిడిగా అనుమతులు ఇచ్చేసినట్టుగా చూపి.. జూన్ 14న డబ్బులు కట్టించుకున్న వైనం
- దరఖాస్తు చేసిన వారి పేరుతో ఇప్పటికీ మీటర్లు కూడా లేవు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): మాజీ మంత్రి కొడాలి నాని రియల్ ఎస్టేట్ వెంచర్‌లో విద్యుత్ లైన్ల వ్యవహారంలో కొత్త విషయం వెలుగు చూసింది. చేసిన దొంగపని బయట పడుతుందన్న ఉద్దేశ్యంతో డీఈఈ కట్టిన కొంత మేర చెల్లింపులు కూడా ప్రభుత్వం మారే వరకు కట్టలేదన్నది వెలుగు చూసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో.. ఏడీఈ వెంకటేశ్వరరావు, ఈఈ రామకృష్ణ భయపడిపోయారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి కొడాలి నాని దృష్టికి తీసుకు వెళితే నాకేం సంబంధం అన్నట్టు తెలిసింది. తానేమీ దరఖాస్తు చేసుకోలేదని, డబ్బులు చెల్లించేది లేదన్నట్టుగా కొడాలి నాని మాట్లాడటంతో ఏడీఈ భయపడిపోయి ఈఈ దృష్టికి తీసుకువెళ్లినట్టు సమాచారం. దీంతో ఈఈ, ఏడీఈ మీద సీరియస్ అయినట్టు తెలుస్తోంది. ఈఈ కూడా తాను ఇబ్బందుల్లో చిక్కుకుంటానన్న ఉద్దేశ్యంతో ఏడీఈ మీద ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఏడీఈ మిగతా 6లో..

నేడు జిల్లాకు తెలంగాణ ముఖ్యమంత్రి

మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుడి వివాహానికి హాజరుకానున్న రేవంత్‌రెడ్డి

నూతన దంపతులను ఆశీర్వదించనున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం కృష్ణాజిల్లా వస్తున్నారు. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు తనయుడు నిహార్ పెళ్లి వేడుకలకు హాజరుకానున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో నేరుగా గంగూరులోని ధనేకుల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ దగ్గర దిగుతారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో కంకిపాడులోని 'అయాన' కల్యాణ మండపానికి చేరుకుని వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం హైదరాబాద్ తిరిగి వెళతారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కూడా ఉదయం పెళ్లి వేడుకలకు హాజరుకానున్నారు.

గన్నవరం - నూజివీడు రోడ్డులో ఆక్రమణల తొలగింపు

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇది ప్రధాన రోడ్డు



గన్నవరంలో తొలగిస్తున్న ఆక్రమణలు

- రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు
- ఖమ్మం జిల్లా, ఎన్టీఆర్ వాయువ్య ప్రాంతాలన్నీ ఈ మార్గం నుంచే ఎయిర్‌పోర్టుకు రాకపోకలు

అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే గన్నవరం- నూజివీడు రోడ్డులో (గన్నవరం పట్టణంలో) ఆక్రమణల తొలగింపు ప్రారంభమైంది. సుమారు 70 నుంచి 100 అడుగుల విస్తీర్ణం కలిగిన ఈ రోడ్డు కొన్నేళ్లుగా కొంతమంది ఆక్రమణదారుల కారణంగా కుచించుకుపోయింది. రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. గన్నవరం పట్టణంలో ప్రధానమైన ఈ రోడ్డు విస్తరణకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శ్రీకారం చుట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ఎంతో కాలంగా ఈ రోడ్డును ఆక్రమణల చెర నుంచి విడిపించటానికి, విస్తరించటానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవరూ సాహసం చేయలేదు. రోడ్డు ఉద్దేశ్యాన్ని దెబ్బతీస్తున్న ఆక్రమణల తొలగింపునకు యార్లగడ్డ ప్రత్యేక చొరవ చూపారు. దీంతో ఈ రోడ్డు విస్తరణకు అడుగులు పడ్డాయి.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): గత పదిహేనేళ్లుగా గన్నవరం ప్రధాన రోడ్డు ఆక్రమణలకు గురవుతూ వస్తోంది. రోడ్డు కాస్తా కుచించుకుపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. గత పదేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోయారు. ఎన్టీఆర్ జిల్లా వాయువ్య ప్రాంతాలైన తిరువూరు, విస్సన్నపేట, ఏ.కొండూరు, మైలవరం, జీ.కొండూరు ప్రాంతాల ప్రజలతో పాటు ఖమ్మం జిల్లా నుంచి విమానాశ్రయానికి వచ్చే వారికి గన్నవరం - నూజివీడు రోడ్డు ప్రధాన రహదారిగా ఉంది. గన్నవరం పట్టణంలో చేపల మిగతా 6లో..

మచిలీపట్నం నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.10501/2015-G1 తేది.29-04-2025.

బహిరంగ ప్రకటన

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో G+3 ఇళ్ళ లబ్దిదారులు బ్యాంకు ఋణము పొందినప్పటికీ ఇంకనూ లబ్దిదారుని రుసుము (రెండవ డి.డి) చెల్లించని వారు నూట నలబై ఒకటి (141) మంది ఉన్నారు.

ఈ 141 మంది టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు తెలియజేయునది ఏమనగా 07-05-2025 (బుధవారం) సాయంత్రం 5.30 ని.లలోగా 430 SFT టిడ్కో ఇంటి లబ్దిదారులు వారు కట్టవలసిన రెండవ డి.డి ఎమౌంట్ (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు) రూ.25,000/-, అదే విధముగా 365 SFT ఇంటి టిడ్కో లబ్దిదారులు (అక్షరాల పన్నెండు వేల ఐదు వందల రూపాయలు) Rs.12,500/-. ది మేనేజింగ్ డైరెక్టర్, APTIDCO (THE MANAGING DIRECTOR, APTIDCO, VIJAYAWADA) విజయవాడ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి మచిలీపట్నం నగరపాలక సంస్థ కార్యాలయములోని టౌన్ ప్లానింగ్ విభాగము ది.07-05-2025వ తేదిలోగా చెల్లించవలెను. లేనిచో వారికి మంజూరు చేయబడిన టిడ్కో ఇళ్ళు తదుపరి ఎటువంటి నోటీసు లేకుండానే రద్దు చేయబడును మరియు ఇతర అర్హులైన లబ్దిదారులకి అదే ఇళ్ళు మంజూరు చేయబడును.

ఇదే ఆఖరి బహిరంగ ప్రకటన నోటీసు.

కమీషనర్, మచిలీపట్నం నగరపాలక సంస్థ.





పచ్చదనం పరుచుకున్న రాజధాని దారులు



అమరావతి హరిత సోయగం!



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సభకు విచ్చేసే సందర్శకులకు అమరావతి హరిత సోయగంతో ఆహ్లాదాన్ని పంచబోతోంది.. రాజధానిలోకి అడుగు పెట్టగానే.. ఆహా అనిపించేలా ఎటుచూసినా పచ్చదనం ఉట్టిపడేలా వాతావరణం కల్పిస్తున్నారు. ప్రధాన రోడ్లు, జంక్షన్లు, సభా ప్రాంగణం ఇలా రాజధానిలో ఎటుచూసినా సర్వాంగ సుందరంగా కనిపించేలా అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) నందనవనాలను సృష్టించింది. శంకుస్థాపన మహోత్సవానికి వచ్చే అతిథులకు ఆహ్లాదాన్ని కల్పించేలా అమరావతికి హరిత హారాలను అలంకరిస్తోంది.

రాజధాని అమరావతిలోకి ప్రవేశించగానే.. ప్రతి ఒక్కరినీ హరిత సోయగాలు కొత్త అనుభూతులను పంచనున్నాయి. రాజధానిలో ఏ రోడ్డు చూసినా ఉద్యానవనాలను తలపించేలా ఏడీసీఎల్ అద్భుత ఏర్పాట్లు చేపట్టింది. దీనికోసం పెద్దఎత్తున పూలకుండీలు, మొక్కలు తెప్పించారు. రెండు రోజుల్లో మరింత సుందరంగా తీర్చిదిద్దనున్నారు.

అందమైన మొక్కలతో ముస్తాబు

రాజధానిలో రోడ్ల వెంబడి ప్రజలను విశేషంగా ఆకర్షించేలా మొక్కలతో రహదారులు, హెలీప్యాడ్, వేదికకు వచ్చే మార్గాలను ఏడీసీఎల్ ముస్తాబు చేసింది. ఏడీసీఎల్ సీఎండీ లక్ష్మీ పార్థసారథి ఆదేశాలతో ఉద్యానవన

- పునర్నిర్మాణ సభకు వచ్చే వారు మైమరిచిపోయేలా..
- ఉద్యానవనంలా ప్రధాన రోడ్లు, జంక్షన్లు, వేదికలు
- వినూత్న అనుభూతి కలిగేలా భారీగా ప్లాంటేషన్
- సందర్శకులకు ఆహ్లాదం పంచేలా ఏడీసీ కృషి



విభాగం రాజధానిని పచ్చటి వనంగా మార్చివేసింది. ఎన్ -9 రోడ్డు ప్రవేశద్వారాన్ని ఖర్జూరం చెట్లతో అందంగా తీర్చిదిద్దారు. ఈ ఖర్జూరం మొక్కల మధ్యన గడిచౌడి పసుపు పూల మొక్కలను నాటారు. చూడటానికి ఈ మార్గం ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. వేదిక దగ్గర బోగన్‌విల్లా, ఫ్లమేరియా పుష్ప జాతుల మొక్కలతో అందంగా తీర్చిదిద్దారు. మందడం గ్రామం దగ్గర ప్రధాన రహదారికి రెండువైపులా డెంద్రోబియం పసుపు రంగు ఆకులతో కూడిన మొక్కల పెంపకం పూర్తయింది. ఈ మార్గం పొడవునా ఇవి అందాన్ని తెచ్చాయి.

రోడ్ల వెంబడి పచ్చటి తివాచీల్లా..

అమరావతి ప్రధాన రహదారి అయిన సీడ్‌యాక్సెస్ రోడ్డును తివాచీ పరిచినట్టుగా పచ్చటి లాన్, గులాబీ రంగు లాగర్‌స్ట్రోమియా మొక్కలతో అలంకరించారు. ఈ మార్గం హైలెట్‌గా నిలుస్తోంది. సీడ్‌యాక్సెస్ రోడ్డుకు మూడు సెంట్రల్ మీడియంలను చక్కటి పూలచెట్లతో మనసును సాంత్వన పరిచేలా ఉద్యానవనం మధ్య నుంచి వెళుతున్నట్టుగా తీర్చిదిద్దారు. మల్కాపురం ఉద్యానవనం ప్రాంతంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ల నుంచి ప్రధాన వేదిక వరకు రోడ్లకు రెండు వైపులా బోగన్‌విల్లా పూల కుండీలను ఏర్పాటు చేశారు. సచివాలయం ప్రవేశ ద్వారం దగ్గర తివాచీ పరిచినట్టుగా ఆకుపచ్చటి లాన్, ఫైకస్ పాండా, మాల్ఫిజియా కోన్, డ్రెస్సినియా మహాత్మా, ఖర్జూరం చెట్లతో అందంగా అలంకరించారు. అమరావతి పునర్నిర్మాణ సభలోకి వచ్చేవారెవరైనా సరే.. ఒక ఉద్యానవనం నుంచి ప్రాంగణంలోకి వచ్చేలా పచ్చదనాన్ని తీర్చిదిద్దారు.

---

90 శాతం పనులు పూర్తి

- పునర్నిర్మాణ సభకు చురుగ్గా ఏర్పాట్లు!
- నేటితో పూర్తికానున్న సభాప్రాంగణ పనులు
- ప్రధాని భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీజీ బలగాలు
- రూట్ మ్యాప్ విడుదల చేసిన సీఆర్‌డీఏ



తుది దశలో బహిరంగ సభ ఏర్పాట్లు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన నేపథ్యంలో, రాజధానిలో బహిరంగ సభ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. సభ నిర్వహణకు కేవలం రెండు రోజులు మాత్రమే సమయం ఉండటంతో.. మే 1 నాటికి ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయాలన్న లక్ష్యం దిశగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే అమరాతిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మరోవైపు కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. ప్రధాని మోదీ భద్రతా దళాలు అమరావతి చేరుకున్నాయి. ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో ఎస్పీజీ దళాలు జల్లెడ పట్టాయి. హెలిప్యాడ్, సభా వేదిక మార్గం దగ్గర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై అదనపు డీజీ మధుసూదన్‌రెడ్డి ఎస్పీజీ బృందాలకు వివరించారు. సభకు వచ్చే వారికోసం సీఆర్‌డీఏ అధికారులు రూట్ మ్యాప్‌ను విడుదల చేశారు. సభకు చేరుకునేందుకు మొత్తం 6 రూట్లను నిర్ణయించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కరకట్ట మీదుగా సభా ప్రాంగణం వరకు వీవీఐపీ కారిడార్‌గా నిర్ణయించారు. విజయవాడ వెస్ట్ బైపాస్ నుంచి కూడా సభాస్థలికి వెళ్లటానికి ఏర్పాట్లు చేశారు. మొత్తం ఆరుచోట్ల పార్కింగ్ ప్లేస్‌లు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి కొద్ది సేపట్లోనే సభా వేదిక దగ్గరకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.

నేటి సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తికావాలి

- అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు

అమరావతి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : మే 2న ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రానికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. సమావేశంలో నారాయణ మాట్లాడుతూ.. సభకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు, ఆహారం ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశాలుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి సభావేదిక, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ వీర పాండ్యన్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మధుసూదన్ రెడ్డి, గుంటూరు ఎస్పీ, కలెక్టర్ నాగలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఇతర అధికారులు పాల్గొన్నారు.




అధికారులతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మంత్రి నారాయణ



బాధితురాలి కుటుంబసభ్యుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

భార్యపై కత్తితో దాడి!

- మరదలికి తీవ్ర గాయాలు
- భార్య పరిస్థితి విషమం
- పరారీలో భర్త



భూమిక

గుడివాడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : వ్యసనాలకు బానిసై, అనుమానంతో భార్యపైనే కిరాతకంగా కత్తితో దాడిచేసిన ఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. స్థానిక ఇందిరాకాలనీలో నివాసముంటున్న మట్టా అశోక్(28), భూమిక (23)లకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు సంతానం. ఆటోడ్రైవర్‌గా పనిచేసే అశోక్ వ్యసనాలకు బానిసై తరచూ భార్యను వేధించేవాడు. వేధింపులు భరించలేక కొంతకాలంగా భూమిక, పిల్లలతో కలిసి పక్కవీధిలో ఉంటున్న తల్లి రాణి వద్ద ఉంటోంది. మంగళవారం తన దుస్తులను తీసుకువెళ్లేందుకు చెల్లి అనుష్కతో కలిసి భర్త ఇంటికి వచ్చింది. దీంతో వారిమధ్య మాట మాట పెరిగి అశోక్ భూమికపై కత్తితో దాడి చేసాడు. ముఖం, కడుపులో పొడవడంతో తీవ్రగాయాలయ్యాయి. అడ్డుకోబోయిన మరదలికి చేతికి తీవ్ర గాయమైంది. స్థానికులు ఇరువురిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. భూమిక పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు. భూమిక తల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఘటనపై డీఎస్పీ ధీరజ్ వినీల్ విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూమిక, అనుష్కలను పరామర్శించారు. కుటుంబసభ్యుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితుడు అశోక్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

జగన్ పద్ధతి మార్చుకోవాలి

- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



వన్‌టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో 10శాతం మెజార్టీ రాకపోయినప్పటికీ ప్రతిపక్ష హోదా కావాలని జగన్ మాట్లాడటం సరైంది కాదని, జగన్ పద్ధతి మార్చుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ, ఐదేళ్ల పాటు జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో పునర్నిర్మాణ పనులు ప్రారంభించాల్సి వస్తున్నదన్నారు. అమరావతిని జగన్ నిర్లక్ష్యం చేశారని, రాజధాని విషయంలో జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



స్పోర్ట్స్ మీట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలి

- 'శ్రీ చైతన్య' స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

విజయవాడ/కంకిపాడు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : చైతన్య విద్యా సంస్థలు నాణ్యమైన, మెరుగైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఇష్టమైన క్రీడాంశాల్లో ప్రోత్సహించడం మంచి పరిణామమని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మంగళవారం విజయవాడలో చైతన్య విద్యాసంస్థల రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చైతన్య లాంటి విద్యాసంస్థలు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. అనంతరం శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్‌లో రాష్ట్రంలోని 298 బ్రాంచిల నుంచి 2.21 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో 32,780 మందికి జోనల్ స్థాయిలో పోటీలు నిర్వహించగా 1,392 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ జోన్ ఈజీఎం మురళీకృష్ణ, నెల్లూరుజోన్ ఏజీఎం శ్రీకాంత్, రాజమండ్రి ఏజీఎం పార్థసారథి, సురేష్, చిన్మయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయానికి సమాయత్తం!

(5వ పేజీ తరువాయి)

కొర్రలు,సామలు, మొక్కజొన్న, జొన్నలు అరకిలో చొప్పున పొలంలో వేయాలి. మెంతులు 50 గ్రాములు, ధనియాలు 200 గ్రాములు, తోటకూర, గోంగూర విత్తనాలు 50గ్రాముల చొప్పున చల్లాలి. వంగ, టమాటా, గోరుచిక్కుడు విత్తనాలు 100 గ్రాముల చొప్పున, బెండ, బీర, కాకర, అనప, గుమ్మడి విత్తనాలు 50గ్రాముల చొప్పున, నువ్వులు 150 గ్రాములు, ఆముదం లేదా పొద్దు తిరుగుడు విత్తనాలు 250 గ్రాములు, ఆవాలు 100 గ్రాములు, వేరుశెనగ విత్తనాలు అరకిలో, బంతి విత్తనాలు 100 గ్రాములు మొత్తంగా ఎకరానికి 13.500 కిలోల విత్తనాలను చల్లాలని శాస్త్రవేత్తలు సిఫార్సు చేస్తున్నారు. ఈ విత్తనాల ఖరీదు సుమారు రూ.1200 నుంచి రూ.1300 వరకు ఉంటుంది.

ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

కలెక్టరేట్/గుణదల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2న అమరావతి రాజధాని పనుల పునర్నిర్మాణ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లో మంత్రి సత్యకుమార్, కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అందరి భాగస్వామ్యంతో ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని దశ దిశ నిర్దేశిస్తున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా రైతులు, పారిశ్రామికవత్తేలు, విద్య, వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి సుమారు లక్షమంది కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో తాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుంచి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ధ్యానచంద్ర, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

భారీ బందోబస్తు

ప్రధాని నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు అడ్మిన్ డీసీపీ కె.జి.వి.సరిత తెలిపారు. కమిషనర్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మోదీ గన్నవరం విమానాశ్రయం నుంచి సభావేదిక వద్దకు వెళ్లే మార్గాలన్నీ ఇప్పటికే రూట్ మ్యాప్‌లో పొందుపర్చడం జరిగిందన్నారు. నగరంలో షరతులు ఉన్న రూట్ల మినహా ఇతర మార్గాల్లో నగరప్రజలు రాకపోకలు సాగించేలా చూసుకోవాలన్నారు. వీవీఐపీలు రానుండటంతో ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ బందోబస్తు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ నిలిచిపోతే తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ప్రసాద్, ఏడీసీపీలు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో అడ్మిన్ డీసీపీ సరిత

బీచ్ ఫెస్టివల్..

(5వ పేజీ తరువాయి)

చర్చించారు. బీచ్‌కు, దత్తరామేశ్వరం, పోలీసు ఔట్ పోస్టు వరకు వచ్చే పర్యాటకులకు అనువైన మార్గంపై సమీక్షించారు. దీనిపై మెప్మా పీడీ సాయిబాబు రూపొందించిన మ్యాప్‌ను మంత్రి పరిశీలించారు. 2018లో బీచ్ ఫెస్టివల్‌కు వచ్చిన పర్యాటకుల సంఖ్య ఈ సారి రెట్టింపు అయ్యే అవకాశాలు ఉన్నాయని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.

150 ఎకరాల్లో ఒక మెగా ప్రాజెక్టు

మంగినపూడి బీచ్‌ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపొందించేందుకు ప్రణాళికలు రూపొందించామని మంత్రి తెలిపారు. స్వదేశీ దర్శన్ కింద 150 ఎకరాల్లో ఒక మెగా ప్రాజెక్టు డిజైన్ చేసి కేంద్రప్రభుత్వానికి పంపామని చెప్పారు. ఆ ప్రాజెక్టు కింద నిధులు మంజూరైతే వివిధ ప్రైవేటు, పబ్లిక్ రంగ సంస్థలు రూ.1500 కోట్లతో స్టార్ హోటల్స్, రిసార్టులు నిర్మించేందుకు ముందుకు వస్తాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి గన్నవరానికి విమానంలో వచ్చే పర్యాటకులు గంటలో మంగినపూడి బీచ్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. వారాంతపు సెలవులు గడిపేందుకు యాత్రికులు వచ్చే విధంగా బీచ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. మచిలీపట్నం గేట్‌వే ఆఫ్ అమరావతిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని, కాగిత వెంకటేశ్వరరావు, మోటమర్రి బాబా ప్రసాద్, హసీంబేగ్, గొర్రెపాటి గోపీచంద్, లంకే శేషగిరి, లంకే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు..

(5వ పేజీ తరువాయి)

మార్కెట్ ఏరియా నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు రెండు వైపులా ఆక్రమణలు ఉన్నాయి. ప్రధానంగా గన్నవరం నుంచి నూజివీడు వెళ్లే మార్గంలో రోడ్డు వెంబడి వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానిక పంచాయతీ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు ఆక్రమణలను సింహభాగం తొలగించడంతో గాంధీబొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు విశాలంగా మారింది.

రెండు వైపులా డ్రెయిన్లు

ఆక్రమణల తొలగింపుతో ప్రధాన మార్గం విస్తరణకు అడుగులు పడ్డాయి. రెండు వైపులా డ్రైనేజీ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ నిర్ణయించారు. డివైడర్‌ను తొలగించి సెంట్రల్ మీడియంను కొత్తగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. గతంలో తీన్ మూర్తి చౌక్‌లో మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలు రోడ్డు సగంలో ఉన్నాయి. దీంతో యార్లగడ్డ వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఫోన్ చేసి రోడ్డు విస్తరణ రీత్యా మాజీ ప్రధానుల విగ్రహాలను తాత్కాలికంగా తొలగించాల్సి వస్తుందని, వాటిని కొత్తగా ఏర్పాటు చేసే సెంట్రల్ మీడియం మీద కానీ, మరేదైనా వారు కోరుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. అవసరమైతే సొంత ఖర్చులతో విగ్రహాలను ఏర్పాటు చేస్తానని యార్లగడ్డ చెప్పారు. దీంతో తీన్ మూర్తి చౌక్ సమస్య కూడా తొలగింది. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయం నుంచి చేపల మార్కెట్ వరకు ఆక్రమణలను తొలగించాల్సి ఉంది. ఆ తర్వాత సైడ్ డ్రెయిన్ పనులు చేపట్టి, సెంట్రల్ డివైడర్ తొలగిస్తారు. అనంతరం రోడ్డును విస్తరిస్తారు. రోడ్డును విస్తరించాక.. సెంట్రల్ మీడియంలో ప్రస్తుతం ఉన్న ఎన్టీఆర్ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే భావిస్తున్నారు. కోర్టులకు వెళ్లే దారిలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం కూడా ఏర్పాటు చేయాలని ఆయన చూస్తున్నారు. గన్నవరం పట్టణానికి హైలెట్‌గా నిలిచేలా ఈ రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. రోడ్డు విస్తరణ పనులన్నీ పూర్తయ్యాక నూతన బీటీ లేయర్‌తో ఫినిషింగ్ ఇవ్వనున్నారు.

కొడాలి నాని.. ఇదేం పని!

(5వ పేజీ తరువాయి)

రూ. 6 లక్షల మేర రెండు బిల్లుల్లో డబ్బులు చెల్లించాడు. బిల్లు చెల్లింపులు మాత్రం ఇద్దరి పేరుతో ఉన్నాయి. మొదటి బిల్లు దండమూడి శేషగిరిరావు పేరుతో రూ.3,15,020.05, రెండో బిల్లు కాట్రగడ్డ పద్మజ పేరుతో రూ.3,16,450.69 చెల్లించటం జరిగింది. జూన్ 14, 2024వ తేదీన పేమెంట్లు జరిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో విద్యుత్ శాఖాధికారులు ఆదరాబాదరాగా ఈ ఇద్దరి పేర్లతో అప్లికేషన్లు పెట్టించారు. ఈ వ్యవహారం తమకు ఎక్కడ చుట్టుకుంటుందోనన్న భయంతో విద్యుత్ శాఖ అధికారులు ఫిబ్రవరి 2, 2024వ తేదీన ఏఈ ఎస్టిమేట్స్ వేసినట్టుగా చూపారు. జూన్ 10వ తేదీన రీ అప్రూవల్ ఇచ్చినట్టుగా చూపారు. అదే రోజున ఏఈకి అంచనాలు పంపించినట్టు.. అక్కడ ఆమోదం పొంది, ఏడీఈకి వాటిని పంపించినట్టు, అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత డీఈకి పంపించినట్టు, అదే రోజున డీఈ ఆమోదించినట్టుగా చూపారు. జూన్ 10వ తేదీన అంచెలంచెలుగా ఉన్న అధికారులంతా కూడా కూడబలుక్కుని అనుమతులు ఇచ్చేసినట్టుగా ఇచ్చారు. ఆగమేఘాల మీద అధికారులంతా అన్ని అనుమతులు వెంట వెంటనే ఇచ్చేసినట్టుగా చూపించారు.

డబ్బులు కట్టిన వారికి అసలు మీటర్లే లేవు!

ఎవరైతే అప్లికేషన్ పెట్టినట్టుగా, డబ్బులు చెల్లించినట్టుగా చూపిన దండమూడి శేషగిరిరావు, కాట్రగడ్డ పద్మజ పేరుతో అసలు మీటర్లే లేవు. దీనిని బట్టి ఈ పేర్లను పెట్టి అధికారులు డబ్బులు చెల్లించినట్టుగా అర్థమవుతోంది. వీళ్లకి సంబంధించి చూస్తే కేవలం అర కిలోమీటరు మేర మాత్రమే డబ్బులు చెల్లించారు. కానీ, కొడాలి నాని వెంచర్‌లో మొత్తం మూడు కిలోమీటర్ల మేర 60 విద్యుత్ స్తంభాలు వేశారు. అలాగే రెండు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టారు. వీటికి ఇంకా రూ.24 లక్షలు చెల్లించాల్సి ఉన్నా కూడా ఆ మొత్తాన్ని చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం విచారణ జరిపితే డబ్బులు కట్టినట్టుగా చెప్పుకోవటానికి వీలుగా తెలివిగా విద్యుత్ శాఖ అధికారులు ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది.

నాని తీరుపై విమర్శలు

కొడాలి నాని రూ.30 లక్షల విద్యుత్ శాఖ సొమ్మును అప్పనంగా తన వెంచర్‌లో ఖర్చు చేయించటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. 2022లోనే తన వెంచర్‌లో మూడు కిలోమీటర్ల పొడవునా విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా డబ్బులు చెల్లించలేదు. కొడాలి నాని డబ్బులు కట్టనని తెగేసి చెప్పటంతో చేసేదేమి లేక విద్యుత్ సిబ్బందే డబ్బులు చెల్లించాల్సిన దుస్థితి దాపురించింది. ప్రభుత్వ సొమ్ముతో పనులు చేయించుకున్న కొడాలి నానిపై విచారణకు ఆదేశించాలని స్థానికంగా డిమాండ్లు వస్తున్నాయి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 440

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

గన్నవరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందాలని డాక్టర్ సృజన అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో ఆశా వర్కర్లకు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వెళ్లి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపాలన్నారు. బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలు అత్యవసరమైతేనే బయటకు రావాలని చెప్పారు. బీవీ ఎంవీ కుమారి, వీకేఎస్ జయలక్ష్మి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సృజన

సాగునీటి వృథాను అరికట్టడమే లక్ష్యం

• నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కోట వీరబాబు, వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, ఎస్ఈ మొహిద్దీన్

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో సాగునీటి వృథాను అరికట్టడే లక్ష్యమని, అందుకు అనుగుణంగా ఆయుకట్టులో నీటి నిర్వహణ సామర్థ్యం పెంచేలా ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరు చేయాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నాగార్జుసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశం డివిజన్ కార్యాలయంలో చైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. తదనంతరం రంగన్నగూడెంలోని క్యాంపు కార్యా లయంలో వారు మాట్లాడుతూ, ఎడమ కాలువ 3వ జోన్‌లోని 2.36 లక్షల ఎకరాల ఆయుకట్టు స్థిరీకరణకు గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువకు 32టీఎంసీల అధికారిక వాటా ఉన్నప్పటికీ ఈ సీజన్‌లో 20 టీఎంసీల నీటిని మాత్రమే సాగునీరు తెలంగాణా నుంచి మనకు వచ్చాయని తెలిపారు. 3వ జోన్ పరిధిలోని బాపుల పాడు మేజర్, జక్కంపూడి మేజర్, జమలాపురం మేజర్, మూలపాడు మేజర్‌లకు నీటి నిర్వహణ సామర్థ్యం లేక కనీసం సాగునీరు అందలేదన్నారు. ఎడమ కాలువ నీటి నిర్వహణ సామర్థ్యం పెంచేలా ఆధునికీరణకు 16వ ఆర్థిక సంఘం నుంచి ప్రతి పాదించిన రూ.199 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేసేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంపిటేటివ్ అథారిటీ, సూపరింటెండెంట్ ఇంజనీర్ మొహిద్దీన్ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ కమిటీ గత తీర్మానం ప్రకారం కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యా లయం అమరావతిలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఎడమకాలువ పరిధిలోని 2వ, 3వ జోన్‌ల కాలువల అధునీకరణ నిర్వహణకు అంచనాలు రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వివరించారు. పలువురు డీసీ చైర్మన్‌లు మాట్లాడుతూ, ప్రాజెక్ట్ కమిటీ డివిజన్, సబ్‌డివిజన్ కార్యాలయాల్లో అనధికారిక ఆక్రమణలను తొలగించాలని, కాలువ, అండర్‌టన్నెల్ల వద్ద రంధ్రాలను పూడ్చి సాగునీటి వృథాను అరికట్టడం ద్వారా చివరి ప్రాంతాలకు నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన డీసీ చైర్మన్‌లు దేవినేని సత్యనా రాయణ, రాపర్ల బాలకృష్ణ, పామర్తి శ్రీనివాస రావు, నూజివీడు, జగ్గయ్యపేట డీఏఈలు సంతోష్, కిషోర్, ఇంజనీరు సీతారావమ్మ, ప్రభు, రామదాసు, శశికుమారి, రాంబాబు, విజయలక్ష్మి, ఈఏలు ప్రసన్న కుమార్, నవీన్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చనలో భక్తులు

గంగానమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన

విజయవాడ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : నున్న గ్రామం బొడపాడులోని సమరసత గంగానమ్మ అమ్మవారి దేవస్థానం తిరునాళ్ల మహోత్సవం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మహిళలు విశ్వశాంతి కోసం సామూహిక లక్ష కుంకుమార్చన చేశారు. జ్యోతిష్య పండితులు మామిళ్లపల్లి పణికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం తిరుప్పావై సేవ సాయంత్రం పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి, పార్వతి పరమే శ్వర్ల ఎదుర్కోలు ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ పెద్దలు విజయలక్ష్మి, తెనాలి లక్ష్మణరావు, పెయ్యల నాగరాజు, అర్చకుడు వేణుగోపాలస్వామి పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

చీరల పంపిణీ

ఉయ్యూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : సేవా కార్యక్రమాల్లో ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు ముందంజలో ఉంటారని క్లబ్ అధ్యక్షురాలు నర్రా సుదారాణి అన్నారు. స్థానిక రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరి యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్నర్‌వీల్‌క్లబ్ సభ్యురాలు మల్లీశ్వరి ఆధ్వర్యంలో 11 మంది మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సేవా కార్య క్రమాల్లో భాగంగా ఇప్పటి వరకు పేదలకు పలు కార్యకమాలు నిర్వహించి తోచిన విధంగా సాయం చేశామ న్నారు. పేద విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి, వృద్ధుల వైద్యఖర్చుల నిమిత్తం సాయం అందించామన్నారు. క్లబ్ కార్యదర్శి అన్నే రాణి, సూర్యకుమారి సభ్యులు పాల్గొన్నారు.



ప్రార్థనల్లో పాల్గొన్న దీపక్ నెక్స్‌జెన్ ఎండీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం

బాలఏసు దీవెనలతో సమాజంలో శాంతి, ప్రేమ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : శాంతి, ప్రేమలతో కూడిన కరుణ సమాజానికి అవసమరమని, అది బాలఏసు దీవెనలతోనే సాధ్యమని దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ఎండీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. బొమ్ములూరులోని బాలఏసు టవర్ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం డైరెక్టర్ చైతన్యవాసుతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బాలఏసు బోధనలే స్ఫూర్తిగా తోటివారికి సహాయం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటూరు విజయ భాస్కర్, గండేపూడి నితీష్‌కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు జైలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఎ.సీతారాంపురం వద్ద ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్‌కు నూజివీడు స్పెషల్ కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించినట్లు వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. చిలకంటి సాంబ శివరావు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళుతుండగా లారీడ్రైవర్ సంజయ్‌రాయ్ గుద్దడం వల్ల రోడ్డుపై పడి మరణించాడని మృతుని కుమారుడు వరప్రసాద్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై మదీనాబాషా కేసు నమోదు చేశారు. వీరవల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన సీఆర్ నెం. 151-2020 ఐపీసీ సీసీ నెం. 84-2025 ప్రకారం నేరం రుజువైనందున నూజివీడు న్యాయాధికారి ముద్దాయికి 15రోజుల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీనివాస్ వివరించారు.

విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు

ఉయ్యూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : మద్యం సేవించి వచ్చి వివాదానికి దిగి విధులకు ఆటంకం కలిగించాడని కలవపాముల గ్రామ సచివాలయ ఉద్యోగి ఉయ్యూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామానికి చెందిన కూరపాటి సతీశ్ మంగళవారం సచివాలయానికి వచ్చి తన భార్య ఇంటిపేరు ఆధార్ కార్డులో మార్చాలని డిజిటల్ అసిస్టెంట్ యు.నాగబానును అడిగాడు. అందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వివాహ ధ్రువీకరణ పత్రం తీసుకు రావాలని నాగబాను సూచించాడు. దీంతో సతీశ్‌వాగ్వాదానికి దిగడంతో కార్యదర్శి, సర్పంచ్ బాలస్వామి అతనికి సర్ది చెప్పి బయటకు పంపారు. అనంతరం సతీశ్ తిరిగివచ్చి సర్పంచ్‌తో ఘర్షణకు దిగగా ఇరువర్గాల మధ్య కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.



ఆత్కూరులో రాజమౌళిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

సీఎం కార్యదర్శి రాజమౌళికి

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శ

ఉంగుటూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : సోదరి భర్త మరణంతో విషాదంలో వున్న సీఎం కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అడుసుమిల్లి రాజమౌళిని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. రాజమౌళి బావ ఆలపాటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయగా ఆయన పెద్దకర్మ, వైకుంఠసమారాధన కార్యక్రమం సోమవారం ఉదయం ఆత్కూరులో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిన యార్లగడ్డ మచిలీపట్నం కలెక్టరేట్లో మంత్రుల సమీక్షా సమావేశంలో పాల్గొనడంతో సమయాభావం వల్ల రాలేకపోయారు. సోమవారం రాత్రి రాజమౌళి నివాసానికి వెళ్లిన ఆయన అక్కడ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజమౌళిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి రామ్‌కిరణ్, దారం విజయ్, టీడీపీ పెదఅవుటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మున్నా రామకృష్ణ, టీడీపీ నాయకులు వడ్లమూడి సుబ్బారావు, షేక్ బాజీషరీఫ్, మల్లికార్జున, బొప్పన భాస్కరరావు, దినేష్, ఆలూరు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం పాల్గొన్నారు.



ఉయ్యూరు శిక్షణ శిబిరంలో పాల్గొన్న తెలుగు ఉపాధ్యాయురాలు సుజాత

పుస్తక పఠనంతో విజ్ఞానం

ఉయ్యూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవుల్లో గ్రంథాయానికి వచ్చి మంచి పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలని తెలుగు ఉపాధ్యా యురాలు కె. సుజాత అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం రెండో రోజు విద్యార్థులకు పుస్తక పఠనం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు కథలు చెప్పి వాటిలో నీతిని వివరించారు. గ్రంథాలయ అధికారి బి. రమణి పాల్గొన్నారు.

గన్నవరం : విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని రిటైర్డు గ్రంథాలయ అధికారి దొండపాటి బాబూరావు అన్నారు. మండలంలోని పురుషోత్తపట్నం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం విద్యార్థు లకు చెస్, క్యారమ్స్, ఆట, పాటలను నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే పుస్తకాలు చదవటం అలవర్చుకోవాలని చెప్పారు. దాతల సహకారంతో విలువైన పుస్తకాలు అందుబాటులోకి వస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయ అధికారి కృపానందం పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : వేసవి సెలవుల్లో విద్యార్థుల సమయం వృథా కాకుండా సద్వినియోగమయ్యేలా గ్రంథాలయాల్లో నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాల్లో పాల్గొని పఠనాసక్తిని పెంపొందించుకోవాలని గ్రంథాలయాధికారులు స్వర్ణలతాదేవి, సుబ్రహ్మణ్యేశ్వరరావు సూచించారు. వీరవల్లి, కానుమోలుల్లో గ్రంథాలయాధికారుల పర్యవేక్షణలో మంగళవారం ఆటలు, పుస్తక పఠనం, తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ర్యాంకులు



మొగల్రాజపురం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ మానవ వనరుల అభి వృద్ధి మేగజైన్ ఎడ్యుకేషన్ వరల్డ్ విడుదల చేసిన ఉన్నత విద్యా విభాగం ర్యాంకింగ్‌లో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 2025-26 సంవత్సరానికి జాతీయ స్థాయిలో 17వ ర్యాంకు, రాష్ట్రంలో స్వయం ప్రతిపత్తి కళాశాలలలో మొదటి ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ చెప్పారు. కళాశాలలో మంగళవా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ర్యాంకుల ఎడ్యుకేషన్ వరల్డ్ ఎడిటర్ దిలీప్‌కుమార్ దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ఆఫీసర్ జి.చక్రవర్తికి కృష్ణా విశ్వ విద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వరరావు సమక్షంలో అందించా రన్నారు. కళాశాల డైరెక్టర్ బాబూరావు మాట్లాడుతూ పాఠ్యాంశాల రూపకల్పన, బోధన, ప్లేస్‌మెంట్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సదుపాయాలు, నాయకత్వం పాలనా నాణ్యత వంటి ఆరు అంశాల ఆధారంగా ర్యాంకులు నిర్ణయిస్తారన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

పెనమలూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : యనమలకుదురు డొంకరోడ్డులోని పార్థసారథి కళ్యాణ మండపం సమీపంలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం తెలియడంతో పెనమలూరు ఎస్‌ఐ ఫిరోజ్ తనసిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. తాడేపల్లికి చెందిన పీతాల కౌశిక్, యనమలకుదురుకు చెందిన బొజ్జగాని భాను ప్రకాష్‌లు రెండుకిలోలకు పైగా గంజాయితో పట్టుబడగా..దుర్గాప్రసాద్ అనే యువకుడు పోలీసులను చూసి పరారయ్యాడు.

కానూరులో ఆరు కిలోలు పట్టివేత..

కానూరుకు చెందిన ముర్ల దేవరాజు, అతని తమ్ముడు ముర్ల తేజలు ఆరు కిలోల గంజాయితో పట్టుబడ్డారు. కానూరు సూపర్‌విజ్ రోడ్డులో దాచిపెట్టిన సదరు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఎస్‌ఐ ఉషారాణి నేతృత్వంలోని పోలీసు సిబ్బంది గంజాయి విక్రేతలను విచారించగా తాము సీలేరు ఏజెన్సీ నుంచి గంజాయిని కిలో మూడువేలకు కొని తెచ్చి విజయవాడలో చిన్నచిన్న పొట్లాలు కట్టి కిలో 40వేల నుంచి 50వేల వరకు అమ్మి అధిక మొత్తంలో లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండుకు తరలించారు.



భూ రీసర్వే వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో హేలా షారోన్

భూ రీసర్వే పక్కాగా చేయాలి: ఆర్డీవో

ఉయ్యూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ డివిజన్ పరిధిలో భూ రీసర్వే నిక్కచ్చిగా చేయాలని ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో సర్వేయర్లు, వీఆర్వోలకు భూ రీసర్వే ఫేజ్-2 పై మంగళవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె పలు సూచనలు చేశారు. డివిజన్ పరిధిలో ఆరు మండలాల పరిధిలో రీసర్వే ఫేజ్-2కు ఎంపికైన 9 గ్రామాల్లో రైతులు, భూ యజమానులకు ముందుకు రీసర్వే నోటీసులు ఇచ్చి వారి సమక్షం లో సర్వే చేయాలన్నారు. రైతుల సందేహాలు నివృత్తి చేసి రీ సర్వే పక్కాగా చేపట్టాలన్నారు. గతంలో సర్వే జరిగినప్పుడు దొర్లిన తప్పులు పునరావృతం కాకుండా ఖచ్చితంగా ఉండేలా చేపట్టాలన్నారు. ఉయ్యూరు తహసీల్దార్ సురేశ్‌కుమార్, సర్వేయర్లు పాల్గొన్నారు.



గన్నవరంలో దీక్ష చేస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎన్ఎంయూఏ జిల్లా అధ్యక్షుడు బి. నాగిరెడ్డి

గన్నవరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1-2019 వెంటనే విడుదల చేయాలని ఎన్ఎంయూఏ జిల్లా అధ్యక్షులు బి. నాగిరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రెండో రోజు దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ రావు, నారాయణ, రెడ్డి, నాని, ప్రభాకర్, రవి, బాజ్జీ, ఉషారాణి పాల్గొన్నారు.

ఉయ్యూరు : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తుందనినేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎస్.రాజేశ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారించక పోవడానికి నిరసనగా ఎన్ఎంయూఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రెండో రోజు ఉయ్యూరులో పీటీడీ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని అసోసియేషన్ జోనల్ సెక్రటరీ అడపా రామారావు, జిల్లా సెక్రటరీ కేవీ రావుతో కలసి సందర్శించి దీక్షలో ఉన్నవారికి నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. డిపో సెక్రటరీ పీఎం కృష్ణ, శివప్రసాద్, టీపీ రావు, కె.శోభనాద్రి, ప్రసాద్, సీతారామయ్య దీక్షలో పాల్గొన్నారు. డీకే రావు, అరుణోదయ, భాగ్యలక్ష్మి, అన్నామణి, శివపార్వతి సంఘీభావం ప్రకటించారు.



నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజేశ్‌కుమార్



లబ్ధిదారులతో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తహసీల్దార్ గోపాలకృష్ణ

ఇళ్లపట్టాల పంపిణీ

పెనమలూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : సుమారు ఎనిమిదేళ్ల క్రితం యనమలకుదురు తాడిగడప డొంకరోడ్డు వెడల్పులో ఇళ్లు కోల్పోయిన 12 మంది నిరాశ్రయ కుటుంబాలకు మంగళవారం ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మండల తహశీల్దారు గోపాలకృష్ణలు పట్టాలు పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించడం విశేషం. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, అనంతనేని ఆజాద్, పాదాల ప్రభాకరరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ కిట్లు అందజేస్తున్న జనసేన నాయకులు రామకృష్ణ

జనసేనను బలోపేతం చేయాలి

పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ

గన్నవరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పార్టీని మరింత బలోపేతం చేయాలని జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. పాత గన్నవరంలోని లక్ష్మీతిరుపతమ్మ కల్యాణ వేదికలో మంగళవారం 69 మంది జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లకు సభ్యత్వ కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి పార్టీని అభివృద్ధి చేయాలన్నారు. 10,400 ఉన్న సభ్యత్వాలను మరింత పెంచాలన్నారు. సభ్యులందరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేసేవారికి ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్‌బాబు మాట్లాడుతూ, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. చిమటా రవివర్మ, పణికుమార్ పాల్గొన్నారు.

పెన్షన్ రూల్స్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి

● ఏపీ స్టేట్ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్

గాంధీనగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 1972 పెన్షన్ రూల్స్‌కు సవరణలు చేస్తూ తీసుకువచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ నగరశాఖ తీర్మానించింది. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు తమ మద్దతు ప్రకటించింది. నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సూర్యరావు, కేఎస్ హనుమంతరావు మాట్లాడుతూ ఈ సవరణలు అమలు చేస్తే పాత పెన్షనర్లు భవిష్యత్‌లో తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెన్షనర్ల మధ్య వివక్షతకు దారి తీస్తుందని, పెన్షనర్లను రెండుగా విభజించే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పాత పెన్షనర్లకు అన్యాయం జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో ఈ చట్టం రాష్ట్రంలోనూ అమలైతే రిటైర్డ్ ఉద్యోగులకు నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడీ నాగేశ్వరరావు, జనార్ధన్‌సింగ్, ఏహెచ్ఎస్ ప్రసాద్, నారాయణరావు, సాయిబాబా, రామచంద్రరావు, పీఏ లక్ష్మీ పాల్గొన్నారు.

రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికలు

పెనమలూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 12న టీఏబీబీఏ సహకారంతో కదిరిలో నిర్వహించే మిస్టర్ ఆంధ్ర, క్లాసిక్ బాడీబిల్డింగ్, ఫిజిక్ స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎంపికలను సింగ్‌నగర్ మనోహర్‌జిమ్‌లో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల మనోహర్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి అశోక్ తెలిపారు. మంగళవారం కానూరు అశోక్‌జిమ్‌లో వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు మే 4న ఆదివారం ఉదయం 9గంటలకు తమ ఆధార్ కార్డుతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 8686771358 నంబరును సంప్రదించాలని కోరారు.

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్సే: పద్మశ్రీ

ఉంగుటూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నేతలను పాకిస్తాన్‌కు వెళ్లిపోండి అని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ మెంబర్ సుంకర పద్మశ్రీ ఘాటుగా స్పందించారు. కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరులోని తన స్వగృహంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది, భారత నిర్మాణం చేపట్టడంలో ప్రధానభూమిక పోషించిది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం గుర్తుపెట్టుకుని మాట్లాడాలని పవన్‌కల్యాణ్‌కు హితవు పలికారు. కులమతాలకు మీరు అతీతమనుకుని మిమ్మల్ని భుజాలపై మోసిన బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాల ప్రజలు రాజకీయ గుణపాఠం చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయని జోస్యం చెప్పారు. ప్రధాని మోదీ రాజధాని పర్యటన సందర్భంగా ఆత్కూరులోని తన నివాసంలో మంగళవారం ఎస్‌బీ పోలీసుల హడావుడిపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజధాని అమరావతి ఉద్యమకారులకు సన్మానంచేసే ప్రణాళికను సిద్ధంచేసిన సీఎం చంద్రబాబునాయుడు రాజధాని అమరావతి కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వారికిచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

కొరియర్ సంస్థపై ఫిర్యాదు

వన్‌టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బంగారం కొనుగోలు చేయగా ఓ కొరియర్ సంస్థ ద్వారా డెలివరీ తీసుకోగా అందులో నకిలీ బంగారం ఉందని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. హైదరాబాద్‌లోని కళ్యాణ్ హైట్స్‌లో జొన్నకూటి శైలజ కుటుంబ సభ్యులతో ఉంటుంది. ఆమె ఢిల్లీలో 51 గ్రాముల బంగారు చైన్‌ను ఆర్డర్‌పై చేయించుకుంది. ఆ చైన్‌ను ఢిల్లీ నుంచి దివ్యా లాజిస్టిక్స్ కొరియర్ ద్వారా విజయవాడ గాంధీనగర్‌లోని కొరియర్ ఆఫీస్‌కు వచ్చింది. ఆమె వ్యక్తిగత పనులపై సోమవారం వి జయవాడ గాంధీనగర్‌లోని కొరియర్ ఆఫీసుకు వెళ్లి రూ.1,75,000లు నగదు చెల్లించి పార్శిల్‌ను తీసుకుంది. అక్కడి నుంచి ఆమె వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధి బీఆర్‌పీ రోడ్డులోని అమ్మ హోటల్ వద్ద ఉన్న సోదరుడు నల్లూరి రాజేష్ వద్దకు వెళ్లింది. ఆమె పార్శిల్ ఓపెన్ చేసి చూడగా, అనుమానం వచ్చింది. వన్‌టౌన్‌లోని ఓ బంగారు షాపునకు వెళ్లి టెస్ట్ చేయించగా నకిలీదని తేలింది. దీంతో బాధితురాలు కొరియర్ ఆఫీసు వద్దకు వెళ్లి సిబ్బందిని ప్రశ్నించగా మాకు తెలియదంటూ సమాధానం చెప్పారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గన్నవరం @1 మిలియన్

విజయవాడ విమానాశ్రయం తన రాజధాని హోదాను నిలబెట్టుకుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు 13లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేసి 40 శాతానికి పైగా వృద్ధిని సాధించింది. ఎప్పుడో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒకసారి 1 మిలియన్ మార్కును సాధించినా జగన్ ప్రభుత్వ హయాంలో తన ఉనికిని చాటుకోలేకపోయింది. ఇన్నాళ్లకు మళ్లీ కూటమి ప్రభుత్వ హయాంలో మరోసారి 1 మిలియన్ మార్కును చేజిక్కించుకుంది.

పది లక్షల మార్కు దాటిన విజయవాడ ఎయిర్‌పోర్టు!

- 13 లక్షల మందికి పైగా ప్రయాణికుల చేరవేత
- పెరిగిన విమాన సర్వీసులు
- విజయవాడ నుంచి మొత్తం 50 విమానాల రాకపోకలు



ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడ విమానాశ్రయం మరోమారు సత్తా చాటింది. మిలియన్ (10 లక్షల) ప్రయాణికుల మార్క్‌ను అధిగమించి అసాధారణ వృద్ధిని నమోదు చేసింది. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో 13,88,943 మంది ప్రయాణికులను చేరవేసి 40శాతం పైగా వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్రంలోనే అత్యధిక వృద్ధి నమోదుతో పాటు దక్షిణ భారత రాష్ట్రాల్లోని ఎయిర్ పోర్టుల్లో కెల్లా అసాధారణ ప్రగతిని సాధించింది. ఇక్కడి నుంచి ప్రస్తుతం 50 సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయి. గత 11 నెలల్లో అదనంగా ఏడు కొత్త సర్వీసులు పెరిగాయి. ముంబాయికి 2, విశాఖపట్నానికి 2, బెంగళూరుకు 2, ఢిల్లీకి 1 చొప్పున సర్వీసులు పెరిగాయి. కొన్ని కారణాల వల్ల విశాఖపట్నం 1, బెంగళూరు (షిర్డీ) 1, సర్వీసులు రద్దయ్యాయి. 2017-18 మధ్య కాలంలో విజయవాడ విమానాశ్రయం స్వర్ణయుగాన్ని చవిచూసింది. రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్రానికే తలమానికంగా నిలిచింది. రాజధాని ఎయిర్‌పోర్టుగా పేరు గడించింది. రాజధానికి రాకపోకలు, సందర్శకుల సంఖ్య పెరగటంతో పాటు అప్పట్లో విమానయానంపై ప్రభుత్వం చూపిన శ్రద్ధ కారణంగా విజయవాడ విమానాశ్రయ మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయి. విమానాశ్రయ విస్తరణకు భూసమీకరణ కింద భూములను సమీకరించి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు అప్పగించటంతో రాష్ట్రంలోనే అతిపెద్ద రన్‌వే కలిగిన ఎయిర్‌పోర్టుల్లో విజయవాడ అగ్రస్థానంలో కొనసాగుతోంది. రన్‌వే విస్తరణతో పాటు నూతన ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్, అదనపు పార్కింగ్ బేలు, టాక్సీవే, రోడ్ల విస్తరణ, కార్గో టెర్మినల్ నిర్మాణం, పాత టెర్మినల్ విస్తరణ, విమానాశ్రయం పరిసరాల ఆధునీకరణ, విమానాశ్రయ అగ్నిమాపక వ్యవస్థను మెరుగుపరచటం, నైట్ ల్యాండింగ్ సదుపాయాలు వంటివి కల్పించటం జరిగింది. దీంతో విజయవాడ విమానాశ్రయం ఒక్కసారిగా బిజీగా మారిపోయింది. 2017-18 మధ్యకాలంలో మిలియన్ మార్క్‌ను అందుకుంది. గత ఐదేళ్లలో విమానయానం కుంటుపడింది. కరోనా తదనంతర పరిణామాలతో విమాన సర్వీసులు సగానికి తగ్గిపోయాయి. గత ప్రభుత్వం విమానయాన రంగం పట్ల పెద్దగా ఆసక్తి చూపించకపోవటంతో సర్వీసులు తగ్గాయి. సింగపూర్ విమాన సర్వీసు రద్దుతో పాటు, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు విమానాలు పెద్ద సంఖ్యలో రద్దయ్యాయి. దీంతో విజయవాడ విమానాశ్రయం ప్రాభవాన్ని కోల్పోయింది. మళ్లీ ఈ 10 నెలల్లో ఊపందుకుంది. ఆర్థిక సంవత్సరం ఆఖరుకు వచ్చేసరికి భారీ వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుతం విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ-3, ముంబయి-2, హైదరాబాద్ - 8, బెంగళూరు - 5, చెన్నై - 4, విశాఖపట్నం - 2, కడప - 1, షార్జా - 1 విమాన సర్వీసు చొప్పున మొత్తం 25 విమానాలు విజయవాడ విమానాశ్రయం నుంచి నడుస్తున్నాయి. రాకపోకలతో కలిపి మొత్తం 50 సర్వీసులు నడుస్తున్నాయి. ప్రస్తుతం విమానయాన సంస్థలు విమానాల కొరతను ఎదుర్కొంటున్నాయి. భారీగా ఆర్డర్ కూడా ఇచ్చాయి. కొంత కాలం వేచి చూస్తే విమానయాన సంస్థలకు కొత్త విమానాలు రాగానే ఇక్కడి నుంచి అనేక ప్రాంతాలకు విమాన సర్వీసులు తిరగనున్నాయి. ముంబయికి మూడో సర్వీసు కూడా ప్రారంభం కావటానికి ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఆసక్తి చూపిస్తోంది. రద్దు చేసిన షిర్డీ విమాన సర్వీసుతో పాటు, సూరత్, కోల్‌కతా, కేరళ, వారణాసికి దేశీయంగా విమాన సర్వీసులకు డిమాండ్ ఉంది. అంతర్జాతీయ సర్వీసుల విషయానికి వస్తే దుబాయ్, సింగపూర్, మలేషియా, శ్రీలంక దేశాలకు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన డిమాండ్ ఉంది. త్వరలో ఇవన్నీ సాకారమైతే విజయవాడ విమానాశ్రయం 20 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే స్థాయికి చేరుకునే అవకాశం ఉంది.

బండి రామకృష్ణకు సముచిత స్థానం

● డీసీఎంఎస్ చైర్మన్‌గా కీలక పదవి ● ఢిల్లీలో ఎంపీ బాలశౌరిని కలిసిన రామకృష్ణ



మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిని ఢిల్లీలో కలిసిన బండి రామకృష్ణ

మచిలీపట్నం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్‌గా మచిలీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి బండి రామకృష్ణను ప్రభుత్వం నియమించింది. జనసేన పార్టీని అంటిపెట్టుకుని, నమ్మకంగా పనిచేస్తున్న ఆయనకు డీసీఎంఎస్ చైర్మన్ పదవి లభించడంతో జనసేన నేతలు ఆయన్ను మంగళవారం కలుసుకుని అభినందనలు తెలిపారు. మచిలీపట్నంలో ఆర్కే గ్రూప్ ఆఫ్ హోటల్స్‌ను, ఆర్కే విద్యాసంస్థను నడుపుతూ మంచి వ్యాపారవేత్తగా పేరు తెచ్చుకున్నారు. 2019 ఎన్నికల్లో మచిలీపట్నం అసెంబ్లీ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీచేశారు. ఓటమి పాలైనప్పటికీ పవన్‌కల్యాణ్‌కు నమ్మకస్థుడిగా ఉన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమిపొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటులో భాగంగా పోటీ చేయకుండా ఉండిపోయారు. టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర గెలుపు కోసం నిస్వార్థంగా పనిచేశారు. మచిలీపట్నం అసెంబ్లీ సీటును త్యాగం చేసిన బండి రామకృష్ణకు కూటమి ప్రభుత్వం సముచితస్థానం కల్పిస్తుందని వేచి చూశారు.

2023 అక్టోబరులో చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం జైలులో ఉంచిన సమయంలో చంద్రబాబుకు మద్దతు తెలిపిన పవన్‌కల్యాణ్ 3 రోజులపాటు మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో వారాహి యాత్రలో పాల్గొన్నారు. అప్పట్లో 3 రోజులపాటు బండి రామకృష్ణ ఇంటిలోనే పవన్‌కల్యాణ్ బస చేశారు. దీంతో ఆయనకు అత్యంత నమ్మకస్తుడిగా మారారు. పదవులు ఆశించకుండా పదేళ్లుగా సేవ చేస్తున్నారు. ప్రస్తుతం డీసీఎంఎస్ చైర్మన్‌గా పదవి పొందిన ఆయన మంగళవారం ఢిల్లీలో ఎంపీ వల్లభనేని బాలశౌరిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ నుంచి మచిలీపట్నం వస్తున్న ఆయనకు గన్నవరం విమానాశ్రయం వద్ద మచిలీపట్నం జనసేన నేతలు గళ్లా తిమోతి, కొట్టే వెంకట్రావ్, గడ్డం రాజు, శాయన శివ, వంపుగడవల చౌదరి, పినిశెట్టి వేణు. జనసేన నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, తనకు పదవి ఇచ్చి గౌరవించిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు, ఎంపీ వల్లభనేని బాలశౌరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తాం

● ఫ్లారెన్స్ నైటింగేల్ విగ్రహావిష్కరణలో మంత్రి కొల్లు రవీంద్ర



ఫ్లారెన్స్ నైటింగేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నంలోని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, తీరప్రాంతంలో ప్రముఖ వైద్యకేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫ్లారెన్స్ నైటింగేల్ విగ్రహాన్ని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. ఆసుపత్రి ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగి పుట్టిన రోజు సందర్భంగా రోగులకు ఇచ్చిన బల్లలు, ట్రాలీలు, మెడిసిన్ ట్రాలీలు మంత్రి ప్రారంభించారు. ఫ్లారెన్స్ నైటింగేల్ ఉద్యానవనాన్ని ప్రారంభించారు. మొక్కలు నాటారు. ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. దాత శ్రీనివాసులురెడ్డిని మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యసేవకు ఫ్లారెన్స్ నైటింగేల్ తమ జీవితాన్ని అంకితం చేశారని, నర్సింగ్ వ్యవస్థకు స్ఫూర్తినిచ్చిన మానవతామూర్తిగా నిలిచారన్నారు. నర్సింగ్ కళాశాలను త్వరగా నిర్మిస్తామని, ఆరోగ్యశాఖ కార్యదర్శితో మాట్లాడామని, మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాలను అభివృద్ధి చేస్తామన్నారు. సూపరింటెండెంట్ ఆశాలత, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశాసజన, ఆర్ఎం నిరంజన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజారమణి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ కుంచే నాని, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, పీవీ ఫణికుమార్ పాల్గొన్నారు.

రాజధాని ఆకాంక్షలు కూటమి ప్రభుత్వంతోనే సాకారం

● స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

అవనిగడ్డ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజల రాజధాని ఆకాంక్షలను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోందని, ఈ పనులు ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతగా సభను జయప్రదం చేయాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేసేందుకు పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సమన్వయ కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ రూ.45 వేల కోట్లతో రాజధాని అమరావతి పనులను ప్రధాని మోదీ ప్రారంభిస్తున్నారని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిలిచిన అమరావతి రాజధాని పనులను కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చంద్రబాబు సారథ్యంలో పనులు పునఃప్రారంభమవుతున్నాయన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షులు మెండు లక్ష్మణరావు, నడకుదుటి జనార్ధనరావు, బండే శ్రీనివాసరావు, తుమ్మల చౌదరిబాబు, మత్స్యకార సంఘ నేత లకనం నాగాంజనేయులు, పార్టీ సీనియర్ నేతలు బండే కనకదుర్గ, కర్రా సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మోర్ల జయలక్ష్మి, పార్టీ ముఖ్య నేతలు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మారెడ్డి పట్టాభి



మేకప్‌మేన్ శేఖర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మల్లికార్జునరావు తదితరులు

ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం

విజయవాడ కల్చరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో మంగళవారం సాయంత్రం ఈ ఉత్సవం ఏర్పాటు చేశారు. 22 మంది నాట్యాచార్యులు పాల్గొన్నారు. వారి శిష్య బృందాలతో వివిధ సంకీర్తనలకు, కృతులకు బృంద నృత్యాలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. నాట్యాచార్యులు దేవరకొండ చంద్రశేఖర్-బ్రహ్మాంజలి, ఎ.సంతోష్-అంబాస్తవం, మూల్పూరి త్రినాథ ఆచార్యులు-ముద్దుగారే యశోద, సప్పా శివకుమార్-భోశంభో, రాయన శ్రీనివాసరావు-శివకైవారం, శారదా రామకృష్ణ-శ్రీశైల మల్లికార్జున శబ్దం, అలివేలు మంగ-శ్రీ గణపతిని సేవించరాదే, శైలశ్రీ-సాంబశివ కీర్తన, పద్మశ్రీ హేమంత్-శివతాండవ స్తోత్రం, ఉషా మాధవి-కులుకక నడవరో, యల్లాజోష్యుల అనురాధ-జై దేవుని అష్టపది, భాగవతుల సౌమ్య-భావములోన, భాగవతుల వెంకట్రామ శర్మ-శంభో మహాదేవ, భాగవతుల శ్రీనివాస శర్మ- ఇదిగో భద్రాద్రి, చింత రవి బాలకృష్ణ-వినరో భాగ్యము, పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు-వారాహి స్తుతి, చదలవాడ ఆనంద్-తిల్లానా, సిహెచ్.అజయ్‌కుమార్-మరకతమణిమయ, చింత వెంకట శివరామకృష్ణ-మండోదరి శబ్దం, ఘంటసాల పవన్‌కుమార్-బృందావన నిలయే, చింత వెంకట్-ఐగిరి నందిని అంశాలకు నర్తించి మైమరిపించారు. నాట్యాచార్యులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఘనంగా సత్కరించి అభినందించారు.

పీ4 ఒక గేమ్‌చేంజర్

● ముప్పాళ్లలో విజయవంతంగా అమలవుతున్న పథకం
● హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న మార్గదర్శులు, లబ్ధిదారులు

చందర్లపాడు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ల గ్రామం చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 పథకం అమలుకు ఈ గ్రామం వేదికగా మారింది. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ శోభను అలంకరించింది. లబ్ధిదారులు, మార్గదర్శకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పథకాన్ని తక్కువ కాలంలోనే అభివృద్ధి చేసి అమలు చేయడంపై ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఊహించినట్టే ప్రజల అభ్యున్నతికి దోహదపడేలా ఈ పథకం రూపుదిద్దుకోవడం ఓ విశేషంగా నిలిచింది. ముప్పాళ్లలోనే మొదటిసారిగా అమలవుతున్న ఈ పథకం ద్వారా ప్రభుత్వ సంకల్పం గ్రామీణ జీవితాల్లో స్పష్టంగా ప్రతిఫలిస్తోంది. ఈపథకం ద్వారా లబ్ధి పొందుతున్న బంగారు కుటుంబాలు, మార్గదర్శులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఇది వారి జీవన విధానాన్ని మార్చ్చే తీసుకెళ్తోందన్నారు.

అరుదైన ఆలోచన.. అనూరాధ, అంబా కోచ్ అధినేత, ముప్పాళ్ల



సమాజంలో పేదరికాన్ని రూపుమాపే బాధ్యత సమాజంలో ఎదిగిన వారికి అప్పగించే ప్రక్రియ ఎంతో అరుదైన ఆలోచన. అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసే దార్శినిక ముఖ్యమంత్రి చంద్రబాబు మదిలో మెదిలిన ఈ పథకం సమాజ గమనాన్ని మార్చనుంది. చంద్రబాబు కలను సాకారం చేసేందుకు సాధ్యమైన సాయం చేసేందుకు మా సంస్థ సిద్ధంగా ఉంది.

సమగ్రాభివృద్ధికి పీ4 దోహదం
మణికుమార్, క్రక్స్ బయోటెక్ ప్రతినిధి



పీ4 పథకం ద్వారా పేద కుటుంబాలు తమ కాళ్లపై తాము నిలబడేలా సాయం చేయడం మంచి పరిణామం. మార్గదర్శుల సాయంతో బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగితే దేశానికే మేలు జరుగుతుంది. మా పరిశ్రమ సాధ్యమైన మేర సాయం అందించేందుకు సిద్ధంగా ఉంది. సీఎం ఆలోచనకు అనుగుణంగా సంస్థ పని చేస్తుంది.



చంద్రబాబు దార్శనికతకు అద్దంపట్టే పథకం
మనోజ్, సెంథిని బయోటెక్ సంస్థ ప్రతినిధి

ఉపాధి అవకాశాలు పెంచడం ద్వారా పేదలు స్వయం సంవృద్ధిని సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన. సంపద సృష్టించడం, కుటుంబాలు ఆర్థిక స్థితిగతులు పెంచేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం విజయవంతం కోసం మా సంస్థ చిత్తశుద్ధితో ఉంది.

సామాన్యుల ఊహకందని పథకం
చందోలు భానుమూర్తి, పారిశ్రామిక వేత్త

సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ మరొకరికి సాయం అందించి పైకి తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు ఆలోచన ఎంతో విలువైనది. ఆయన ఆలోచనలను గౌరవించి నాకు చేతనైనంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. సాయం పొందిన వారు బాధ్యతగా ముందుకు సాగి ఆర్థికంగా ఎదగాలి.

దారి చూపిన దైవం
కొండ్రు వెంకట్రావమ్మ, బంగారు కుటుంబం లబ్ధిదారు



ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న మాకు ఉపాధికి ఆటో, కుట్టుమిషన్ ఇప్పించడంతో పాటు ఇంటి స్థలం, ఇల్లు ఇస్తున్న సీఎం చంద్రబాబు మాకు దైవం వంటివారు. ఆయనిచ్చిన అవకాశంతో స్వతంత్రంగా ఎదిగి పీ4 పథకానికి మంచి పేరు తీసుకువస్తాం.

ఏపీ ఫైబర్ నెట్‌ను నిలబెట్టండి

● ఏపీ కేబుల్ ఆపరేటర్స్ జేఏసీ నేతలు శ్రీరామ్, మధుబాబు

ధర్నాచౌక్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు మానస పుత్రిక అయిన ఏపీ ఫైబర్ నెట్‌పై దృష్టి సారించి వ్యవస్థలోని సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఫైబర్ నెట్ ఆపరేటర్ల జేఏసీ చైర్మన్, ప్రధానకార్యదర్శులు మిరియాల శ్రీరామ్, పెరుమాళ్ మధుబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక ధర్నాచౌక్‌లో జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నిరాహారదీక్ష చేపట్టారు. ఏపీ ఫైబర్ నెట్‌ను నిలబెట్టండి.. ఆపరేటర్లను కాపాడంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుపై ఉన్న నమ్మకం, భరోసాతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఫైబర్ నెట్‌ను 10 లక్షల కనెక్షన్లకు తీసుకువెళ్లామన్నారు. దురదృష్టవశాత్తు జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఈ వ్యవస్థను విస్మరించడంతో 3 లక్షల కనెక్షన్లు తగ్గి ఆపరేటర్లు తీవ్రంగా నష్టం పోయారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ 3 లక్షల కనెక్షన్లు తగ్గి కేవలం నాలుగున్నర కనెక్షన్లు మాత్రమే ఉన్నాయని ఇవి కూడా పోతే ఆపరేటర్లు రోడ్డున పడే పరిస్థితులు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఓపీజీడబ్ల్యూ ద్వారా ఏపీ ఫైబర్ ప్రసారాలు ఇవ్వాలని కోరారు. ఏపీఎస్ఎఫ్ఎల్ నెట్వర్క్ ఇన్ఫ్రాస్టక్చర్ మెయింటెనెన్స్‌లను తక్షణమే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామయ్య, నారాయణ, నామా గిరి, శాంతికుమార్, నగేష్, బసవయ్య పాల్గొన్నారు.



నిరాహారదీక్షలో పాల్గొన్న జేఏసీ నేతలు

ముప్పాళ్లలో పండుగ వాతావరణం



కుట్టుమిషన్లు అందజేస్తున్న మార్గదర్శి చందోలు భానుమూర్తి, చిత్రంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

చందర్లపాడు, ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి) 29: ఎన్టీఆర్ జిల్లాలో 96వేల కుటుంబాలను పీ4 పథకం ద్వారా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మంగళవారం మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో పీ4 పథకం అమలు కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 5న ముఖ్యమంత్రి స్వయంగా ముప్పాళ్లలో ప్రారంభించిన ఈ పథకం ద్వారా మార్గదర్శులు బంగారు కుటుంబాలకు ఉపాధికి అవసరమైన సాయం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కింద ముప్పాళ్లలో తొలి విడతగా 41 మందిని గుర్తించామని, ఇది ఈనాటితో పూర్తయ్యే పథకం కాదన్నారు. దశల వారీగా అభివృద్ధికి సాయం కోరుతున్న కుటుంబాలను గుర్తించి మార్గదర్శుల సాయంతో వారిని అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించిన ఇంటి యజమాని వెంకట్రావమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకున్న మార్గదర్శి సెంథినీ బయోటెక్ పరిశ్రమ ఆటో రిక్షా అందజేశారు. అలాగే నాగరత్నం కుంటుబాన్ని దత్తత తీసుకున్న మార్గదర్శ క్రక్స్ బయోటెక్ పరిశ్రమ ఆటోను అందజేసింది. లక్ష్మయ్య, రమాదేవి దంపతులను దత్తత తీసుకున్న అంబా కోచ్ పరిశ్రమ ఇరువురికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 440

ఎన్ఎంయూ నిరాహార దీక్ష విరమణ

గుడివాడ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి) : సర్క్యులర్ 1/2019ని వెంటనే అమల్జేసి, నైట్ షిఫ్ట్ అలవెన్సును రూ.400లకు పెంచాలని కోరుతూ స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేపట్టిన రెండ్రోజుల రిలే నిరాహార దీక్షలు ముగిశాయి. మంగళవారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు దీక్షాపరులకు నిమ్మరసమిచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి కృష్ణమూర్తి, గ్యారేజ్ కార్యదర్శి సురేష్, అధ్యక్షుడు వాసు, నాయకులు రవి, ఎం.ఎస్ రాజు, శంకర్, కిరణ్‌కుమార్, కె.వి.ఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.



నిరాహార దీక్షను విరమింపజేస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి) : స్థానిక లింగవరం(గుడివాడ) 220 కేవీకే సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 30వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నాగవరప్పాడు, నందివాడ మండలం జనార్థనపురం, పుట్టగుంట గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



నాట్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఘనంగా ప్రపంచ నాట్య దినోత్సవం

కూచిపూడి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాపీఠంలో నాట్యాచార్యులు, నాట్య విద్యార్థులు ప్రపంచ నాట్య దినోత్సవం నిర్వహించారు. తొలుత నటరాజస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, నాట్యాచార్యులు యేలేశ్వరపు శ్రీనివాస్, యేలేశ్వరపు వెంకటేశ్వర్లు, వెంకట దుర్గా భవాని, హరనాథ శాస్త్రి, పణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన టీడీపీ నేతలు

గుడివాడ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వంలో పట్టణ వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసుల్లో స్థానిక ఏలూరురోడ్డులోని కోర్టు భవనాల సముదాయంలోని కోర్టుకు మంగళవారం టీడీపీ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నాయకులు దింట్యాల రాంబాబు, ముళ్లపూడి రమేష్ చౌదరి, షేక్ జానీ షరీఫ్, అడుసుమిల్లి చిట్టిబాబు, షేక్ సర్కార్, దాసు శ్యామ్‌ప్రసాద్, మిక్కిలినేని రమేష్ తదితరులు హాజరయ్యారు.

సచివాలయ భవన నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..!

● అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన సచివాలయ భవనం ● పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - పమిడిముక్కల) : హనుమంతపురంలో గ్రామసచివాలయ భవన నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంటుంది. వైసీపీ హయాంలో రూ. 43.6లక్షల అంచనాలతో భవన నిర్మాణ పనులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అయితే నిధుల కొరతతో భవన నిర్మాణం మధ్యలోనే అసంపూర్తిగా నిలిచిపోయింది. గ్రామపంచాయతీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోగా గత ప్రభుత్వం గ్రామసచివాలయం కోసం నూతన భవన నిర్మాణం చేపట్టింది. రూ. 23 లక్షల పనులు పూర్తికాగా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఎక్కడి పనులు అక్కడే నిలిపివేసినట్టు సమాచారం. దీంతో అసంపూర్తిగా ఉన్న భవనం వృథాగా ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా తయారైందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం గ్రామసచివాలయం అద్దె భవనంలో కొనసాగుతుంది. ఇప్పటికైనా సదరు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సచివాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, భవనాన్ని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బిల్లులు రాకపోవడంతో నిర్మాణం నిలిచిపోయింది

గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో గ్రామసచివాలయ భవన నిర్మాణం మధ్యలో నిలిపివేశాడు. ఇప్పటివరకు రూ. 23 లక్షల పనులు మాత్రమే జరిగాయి. చేసిన పనులకు బిల్లులు రాలేదని గుత్తేదారు వాపోతున్నాడు.

పృథ్వీరాజ్, పంచాయతీ రాజ్ ఏఈ



నిరుపయోగంగా ఉన్న గ్రామ సచివాలయ భవనం



అసంపూర్తి నిర్మాణంతో ఉన్న సచివాలయ గదులు

ఐటీఐ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానించినట్టు కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్/కన్వీనర్ ఎల్.గౌరీమణి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 10వ తరగతి పాసైన యువతీ,యువకులు ఐటీఐ, ఏపీజీవో.ఇన్ ఆన్‌లైన్ ద్వారా మే నెల 24వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కోసం విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐలో మే 26వ తేదీలోగా వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. వివరాలకు 08674-295953, సెల్ నెంబర్ 82975 74757లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ గౌరీమణి కోరారు.

కొనకళ్ల సీతయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

గుడివాడ : టైఫాయిడ్ జ్వరం, రక్తహీనతతో బాధపడుతూ స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముబారక్ సెంటర్‌కు చెందిన మహ్మద్ షాదీయాకు రక్తం అవసరమైంది. దీంతో సదరు కుటుంబ సభ్యులు కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్యను సంప్రదించారు. మంగళవారం స్థానిక ఆస్పత్రికి చేరుకుని రక్తదాత అసిలేటి ప్రసాద్ రక్తదానం చేశారు. రక్తదాత ప్రసాద్‌ను ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందించారు.



రక్తదానంచేస్తున్న ప్రసాద్

మండల సమావేశం బహిష్కరణ

పామర్రు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు గ్రామాల్లో ప్రజలచేత ఎన్నికోబడిన ప్రజాప్రతినిధులమైన ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచ్‌లకు కనీస సమాచారాలు ఇవ్వని ఎంపీపీ సర్వసభ్య సమావేశాలు ఎందుకు అంటూ వైసీపీ ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ సభను వాకౌట్ చేసి వెళ్లిపోయారు. పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అధ్యక్షతను మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం సభ్యుల వాకౌట్‌తో ప్రారంభమైంది. మండల పరిషత్‌కు వచ్చిన ఎన్ఆర్‌జీఎస్ అభివృద్ధి పనుల నిర్వహణకు తమను సంతకాలకే పరిమితం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ మండల సర్వసభ్య సమావేశాన్ని వాకౌట్ చేస్తున్నామని వైసీపీ ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్‌తోపాటు మిగిలిన సభ్యులు తలారి మహేష్, తాడిశెట్టి శ్రీనువాసరావు, ఎ.శ్రీనువాసరావులతోపాటు వైసీపీ సర్పంచ్‌లు సభ నుంచి నిష్క్రమించారు. అధికారులు కూటమి నేతలు ఒక్కటై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు.



సభను వాకౌట్ చేస్తున్నట్లుగా ప్రకటిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్

అనంతరం సభలో మిగిలిన టీడీపీ, జనసేన ఎంపీటీసీ సభ్యులైన యెర్నిని అరవింద్, కూనపరెడ్డి సుబ్బారావు, బుర్రె అశోక్‌లతో పలు శాఖలపై చర్చ జరిపి సమస్యలు రానీయకుండా చూడాలని అధికారులకు తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీ కె.జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ గోపాల్ వ్యవసాయశాఖ అధికారి వి.శివనాగరాణి, పీఆర్ఏఈ రామారావు, ఎంఈవో గుమ్మడి పద్మవాణి తదితర అధికారులు, పలుగ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చెరువుల తవ్వకానికి అనుమతులు ఇవ్వొద్దు

● మామిడి బాబూరావు

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : అంగలూరు పరిధిలో రైల్వే ట్రాక్ సమీపంలో వడ్డచెరువు వరిచేలు 50 ఎకరాలను చేపల చెరువుగా మార్చేందుకు అనుమతులు ఇవ్వరాదని మండల కౌలురైతుల సంఘం గౌరవాధ్యక్షులు మామిడి బాబూరావు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం అంగలూరు గ్రామ పంచాయితీలో చెరువుల తవ్వకం విషయమై నిర్వహించిన గ్రామసభలో రైతుకూలీలు, కౌలురైతు సంఘం నాయకులు చెరువులు తవ్వకాన్ని వ్యతిరేకించారు. ఫిషరీస్, వ్యవసాయ అధికారుల సమక్షంలో నిర్వహించిన గ్రామసభలో చెరువులు తవ్వకానికి ముగ్గురు ఆమోదం తెలుపగా, చెరువుల తవ్వవద్దని 18 మంది చెరువులకు వ్యతిరేకత వ్యక్తం చేశారు. దీంతో అధికారులు ముగ్గురు ఆమోదం, 18మంది వ్యతిరేకంగా తీర్మానం చేశారు. గ్రామంలో వ్యవసాయంపై 600 మంది దళితులు, పేద కూలీలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. వ్యవసాయం ద్వారా వారికి ఉపాధి కలుగుతుందన్నారు. చేలను చెరువులుగా మారిస్తే వారు ఉపాధిని కోల్పోతారని ఆయన వివరించారు. 50 ఎకరాలని మొదలు పెట్టి వాటి మాటున 2000 ఎకరాల వ్యవసాయ భూములను తవ్వేయడానికి కుట్రపన్నుతున్నారని ఆయన ఆరోపించారు. చెరువులు తవ్వడానికి పర్మిషన్ ఇవ్వవద్దని ఆర్డీవో, తహసీల్దారులకు లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందచేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దావులూరి ప్రసాద్, కొలంటి రవి, ఉప్పులేటి సునీల్, చిలుముల రాము, రేపల్లె ధనకోటేశ్వరరావు, మామిడి వెంకటేశ్వరరావు, కొడాలి చెట్టిబాబు, కాటూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శన చేస్తున్న రైతుకూలీ సంఘం నేతలు

వరదల నుంచి రక్షణపై అవగాహన

తోట్లవల్లూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదికి వరదలు సంభవించినపుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితులు వస్తే ఎలా స్పందించాలి అనే అంశాలపై మంగళవారం 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది మొబలైజేషన్ డ్రిల్ నిర్వహించారు. ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కామాండెంట్ పవన్ యాదవ్, ఇన్‌స్పెక్టర్ బిటెన్ సింగ్ ఆధ్వర్యంలో తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు గ్రామాల్లో మొబలైజేషన్ డ్రిల్ నిర్వహించి, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. వరదలు వచ్చి లంక గ్రామాలను చుట్టుముట్టినపుడు ప్రజలను బయటకు తీసుకు రావాల్సిన సందర్భంలో స్పందించాల్సిన చర్యలను అసిస్టెంట్ కమాండెంట్ పవన్ యాదవ్ సిబ్బందికి వివరించారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న పవన్ యాదవ్

బాల్య వివాహ రహిత సమాజమే ధ్యేయం

పామర్రు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి గ్రామాల్లోని ఆరోగ్య కార్యకర్తలు, మహిళ సంరక్షణ కార్యదర్శులు సంయుక్తంగా కలసి బాల్య వివాహలు జరగకుండా చూద్దామని పామర్రు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎస్. విజయకుమారి, నూతక్కి సత్యశీలు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం తిరుపతయ్య అధ్యక్షతన మంగళవారం కిశోర వికాసం గ్రామస్థాయి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగే బాల్యవివాహల నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మెస్‌కేలు స్వాతి, స్రవంతి, విజయలక్ష్మి, ధనలత, సుధారాణి, ఏఎన్ఎంలు , తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విజయకుమారి

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ఎంపిక

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక వి.వి.ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో అంతర్జాతీయ సంస్థ ఒమేగ హెల్త్‌కేర్ చెన్నై వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 8 మంది కొలువులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు తెలిపారు.



నివాళులర్పిస్తున్న రావి వెంకటేశ్వరరావు

భోగలింగేశ్వరరావు పార్థివ దేహానికి పలువురి నివాళి

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు టీడీపీ సీనియర్ నాయకులు కాగితం భోగలిగేశ్వరరావు(కేఎల్‌రావు) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. కాగా మంగళవారం రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు గుడ్లవల్లేరులోని లింగేశ్వరావు పార్థీవ దేహన్ని దర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలానే గుడివాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి కుమార్, యెనిగళ్ల నాగేశ్వరరావు, చెరుకు మహేష్, మురాల నరేష్ మండల టీడీపీ నాయకులు తమ సంతాపాన్ని తెలిపారు.

వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



చౌటపల్లి గ్రంథాలయంలో..

గుడివాడ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : చౌటపల్లిలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లో విజ్ఞానాన్ని అందించే విధంగా చూడాలని మండల టీడీపీ నాయకులు అట్లూరి రమణ ప్రసాద్ అన్నారు. మంగళవారం చౌటపల్లి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటపల్లి గ్రంథాలయం 100 సంవత్సరాలకుపైగా బడిన గ్రంథాలయమన్నారు. ఈ గ్రంథాలయంలో అత్యంత విలువైన పుస్తకాలు, విజ్ఞానాన్ని అందించే చాలా ఖరీదైన పుస్తకాలను కాపాడటం పట్ల గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రత్నచంద్ర, గ్రామ ప్రముఖులు అట్లూరి నాగేంద్ర ప్రసాద్, అట్లూరి లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామర్రు: విద్యార్థులు చిన్నతనం నుంచే విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన నీతికథల పట్ల ఆకర్షితులు కావాలని పామర్రు జిల్లా గ్రంథాలయ అధికారి ఎం.యూస్నీరాణి, జమీగొల్వేపల్లి గ్రంథాలయ అధికారి వి.నాగసురేష్‌లు అన్నారు. గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం పిల్లలకు నీతికథల బోధనతో పాటు విషయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషాదేవి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



పామర్రులో..



పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో రెండో రోజు వేసవి శిక్షణా తరగతుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించటం, కథలు చెప్పటం, తెలుగు హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ చేయటం, తెలుగు నుంచి ఇంగ్లీష్ పదాలు రాయటం ప్రాక్టీస్ చేయించారు. మంగళవారం శిక్షణా తరగతులకు 28 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ సభ విజయవంతానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

కూచిపూడి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన అమరావతిలో జరిగే రాజధాని పునఃనిర్మాణ పనుల్లో పాల్గొనేందుకు విచ్చేస్తున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు మొవ్వ ఎండీవో కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించి, ఏర్పాట్లపై చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణం తెలుగువారికి గర్వకారణమన్నారు. ఈ సభ విజయవంతానికి అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా జగదీష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, ఎండీవో జె.విమాదేవి, పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : అమరావతిలో జరిగే సమావేశానికి హాజరవుతున్న ప్రధాని పర్యటనకు మండలం నుంచి భారీగా ప్రజలను తరలించేందుకు కృషి చేస్తున్నట్టు ఎంపీడీవో డివై.విష్ణుప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మేజర్ పంచాయతీల నుంచి ఎక్కువ మందిని బస్సుల ద్వారా అమరావతికి తరలించాలని కోరారు. ఆయా గ్రామ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేకాధికారులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండలంలో ఎక్కువ సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయటం వల్ల అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వెళ్లిన ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది బస్సుల్లో ఒక్కరైనా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్రామాల వారీగా రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

పెదపారుపూడి: మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని పెదపారుపూడి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంగా శ్రీనివాస్ కోరారు. మండలంలో ముందస్తు ప్రణాళిక, తదనుగుణంగా ఆచరణ కోసం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు, క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుంచి మోదీ సభకు 10 బస్సులు కేటాయించామన్నారు. ఉదయం 9 గంటల కల్లా బయలుదేరి వెంట్రప్రగడ చేరుకోవాలన్నారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం బస్సులోనే అందించనున్నామన్నారు. అందరూ సమష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వెలుగు ఏపీఎం మహంకాళిరావు, ఉపాధి టీఏ రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : అంగలూరు బాలికోన్నత పాఠశాలకు,వడ్లమాన్నడు జిల్లాపరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలలో 700 మంది విద్యార్థులకు మినరల్ వాటర్ అందించేదుకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్టు విక్యాబ్ ఫౌండేషన్ ఫౌండర్ పి.వీరరాఘవులు తెలిపారు. ఈమేరకు మంగళవారం వడ్లమాన్నడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన ప్రసాద్‌కు ఏడు నెలలకు సరిపడా మినరల్ వాటర్‌కు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఉపసర్పంచ్ గరికపాటి రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

ఆరాధన మహోత్సవాలు

గుడివాడ : స్థానిక శ్రీనివాస సెంటర్‌లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 54వ వార్షిక ఆరాధన మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలతో పలు భక్తి సంగీత కార్యక్రమాలు, ప్రవచనాలు, ఏకపాత్రాభినయాలు, నృత్య కార్యక్రమాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ పాలూరి సూరిబాబు, వసుధ బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 440

మైనారిటీ మహిళల అభ్యుదయం కోసమే వక్ఫ్ సవరణ చట్టం : బీజేపీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం మైనారిటీ మహిళల అభ్యుదయం కోసం వక్ఫ్ చట్టం తీసుకువచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజాబాబు అన్నారు. ఈశ్వర్ రెసిడెన్సీలో మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవిశంకర్, వక్ఫ్ సవరణ కమిటీ చట్టం రాష్ట్ర కన్వీనర్ ముళ్లపూడి రేణుకా, బీజేపీ నాయకులు సయ్యద్ బాషా, గుత్తికొండ రాజాబాబు, పంతం వెంకట గజేంద్రరావు, శేషకుమార్, రాము, పోతిరెడ్డి కృష్ణకాంత్ తదితరులు మాట్లాడారు. దశాబ్దాలుగా ముస్లిం వర్గాలకు పరిమితమైన వక్ఫ్‌బోర్డులో ముస్లిం మహిళలు, వెనుకబడిన తరగతులకు చోటు దక్కేలా ప్రధాని చేశారన్నారు.



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిమెంట్ బెంచీలను ప్రారంభించి సిబ్బంది సమస్యలను వింటున్న మంత్రి కొల్లు రవీంద్ర

మానవత సేవలు అభినందనీయం

● బెంచీలను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : బుడమేరు వరద బాధితులను ఆదుకోవడంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అందించిన సేవలు మరువలేనివని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కలెక్టరేట్, దేవాలయాలు, పాఠశాలల్లో సిమెంటు బెంచీలను ఏర్పాటు చేసింది. మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సిమెంటు బెంచీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ అయ్యప్ప స్వామి, కార్యదర్శి హసీంబేగ్, మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, డైరెక్టర్ బచ్చుల బోసుబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా తమకు జీతాలు సక్రమంగా అందడం లేదని మంత్రికి ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆయాలు చెప్పారు. కార్పొరేటర్ దేవరపల్లి అనిత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



పెదపట్నంలో మట్టి మాఫియాను అడ్డుకుంటున్న ఆర్ఐ శేఖర్

మట్టి మాఫియాకు రెవెన్యూ అడ్డుకట్ట

● చెక్‌పోస్టు ఏర్పాటు చేసి కాపలా

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : బందరు మండలం పెదపట్నంలో మట్టి మాఫియాను రెవెన్యూ అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. ఆర్ఐ చంద్రశేఖర్ పెదపట్నం, కరగ్రహారం, పోతేపల్లి, సిరివెళ్ళపాలెం గ్రామాల్లో మట్టి తవ్వకాలపై దాడులు జరిపారు. అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న ట్రాక్టర్లను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. పెదపట్నంలో రోడ్ల పక్కన షామియానాలు వేసి చెక్ పోస్టులను తహసీల్దార్ ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టుల వద్ద రెవెన్యూ అధికారులు ఎనిమిది గంటలకు ఒకరు షిఫ్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు. అనుమతులు లేకుండా చెరువులు తవ్వితే చర్యలు తప్పవన్నారు.



టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న పోతన స్వామి, మురళీధర్, హరిరామ్

బాలుడి మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి : కూటమి నేతల డిమాండ్

గూడూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఆకుమర్రు గ్రామంలో ఐదేళ్ల బాలుడు నవనీత్ మరణానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. టీడీపీ మండల కార్యాలయంలో డీసీ చైర్మన్ పోతన స్వామి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారి మురళీధర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన హరిరామ్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోపీ నాగబాబు మాట్లాడుతూ, గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా చెరువు లోతుగా తవ్వడం వల్లే నవనీత్ మరణించాడన్నారు. బాధ్యు లైన వారిపై పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి వదిలేశారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువు తవ్వేందుకు కారకులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకువెళతామని, అవసరమైతే హైకోర్టును కూడా ఆశ్రయిస్తామన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఉమా సాయిరామ్, కూటమి నాయకులు, మాజీ సర్పంచ్ పోతన రామోజీ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కులేని మహిళను బుక్ కీపర్‌గా నియమించారని జేసీకి డ్వాక్రా మహిళల ఫిర్యాదు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామంలో ఓటు హక్కు లేని మహిళను బుక్ కీపరుగా ఎలా నియమిస్తారని, ఎనిమిది నెలలుగా రుణాలు అందడం లేదని గుండుపాలెం గ్రామ డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గుండుపాలెం డ్వాక్రా మహిళలు విజయలక్ష్మి, రాధ, కోటమ్మ మంగళవారం జేసీ గీతాంజలి శర్మను కలిసి తమ గోడు వినిపించుకున్నారు. ఓటు హక్కు లేని రోహిణి అనే మహిళను బుక్ కీపరుగా నియమించారని ఆదర్శగ్రామ సంఘం మహిళలు ఫిర్యాదు చేశారు. రుణాలు నూరుశాతం చెల్లించినా ఎనిమిది నెలలుగా కొత్త రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. రుణాలివ్వకుండా నరసింహారావు అనే వ్యక్తి బుక్ కీపర్‌ను బెదిరిస్తున్నాడన్నారు. ఎవరికి తెలియకుండా బుక్ కీపరుగా రోహిణి అనే మహిళను ఆన్‌లైన్ చేయించారని, దీని వల్ల గ్రూపులు సక్రమంగా కొనసాగడం లేదన్నారు. సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డ్వాక్రా మహిళలు కోరారు.



కొల్లూరికి బీజేపీ నాయకుల సత్కారం

అవనిగడ్డ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : దివి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావును బీజేపీ రాష్ట్ర మత్స్యకార సెల్ కన్వీనర్ బొమ్మిడి గణేష్ నేతృత్వంలో ఘనంగా సత్కరించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై కొల్లూరి చేసిన పోరాటాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. జనసేన నేత అంద్రాజు శ్రీనివాస్, కూటమి నేతలు మేడికొండ విజయ్, కొక్కిలిగడ్డ బ్రూస్లీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న నాంచారయ్య



అవనిగడ్డ డిపో వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న కార్మికులు

బందరు, అవనిగడ్డలో ఆర్టీసీ కార్మికుల దీక్షలు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : సమస్యలను పరిష్కరించాలంటూ మచిలీపట్నం ఆర్టీసీ డిపో వద్ద రెండోరోజు మంగళవారం కూడా ఎన్ఎంయూ నాయకులు రిలేదీక్షలు జరిపారు. రిలే నిరాహార దీక్షల్లో ఎస్. రాఘవరావు, వి. రాఘవయ్య, ఓ. కృష్ణమూర్తి, మెహర్ బాబా, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. దీక్షాశిబిరాన్ని జిల్లా నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా చైర్మన్ వడ్డి నాంచారయ్య ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ కార్మికుల సమస్యలు పరి ష్కారం కావడం లేదన్నారు. కార్మికులకు బకాయిలు తక్షణం చెల్లించాలన్నారు. యూనియన్ డిపో అధ్యక్షుడు వి.వి. రావు, కార్యదర్శి ఎం.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూ నిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను వెంటనే అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్‌లు, అక్రమ తొలగింపులను వెంటనే నిలుపుదల చేయాలని, నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఉద్యోగులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఆర్టీసీ ఉద్యోగులు కెవి.రావు, కె.రామకృష్ణ, బి.సంజీవరావు, పిబిబివి.రావు, సిహెచ్.వి.రావు, ఎన్.ఆంజనేయులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయానికి ఆర్టీసీ బస్సులను నడపాలి

నాగాయలంక, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : నాగాయలంక నుంచి మచిలీపట్నం, విజయవాడ ప్రాంతాలకు నిర్ణీత సమయంలో ఆర్టీసీ బస్సులు నడపాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు. నిర్ణీత సమయాల్లో ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, తప్పనిసరిగా ఆటోలో వెళ్తూ భద్రతలేని ప్రయాణం చేస్తున్నామని పలువురు ప్రయాణికులు వాపోయారు. అవనిగడ్డ డిపో బస్సు ఉదయం 11.30 గంటలకు మచిలీపట్నం నుంచి నాగాయలంక వచ్చి తిరిగి వెళ్తుంది. వారానికి రెండు రోజులపాటు ఆ బస్సు రాకపోవటంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నాగాయలంక నుంచి విజయవాడకు వెళ్లే అవనిగడ్డ డిపో బస్సు రాకపోవటంతో ఎండలో నిలబడి నీరస పడిపోయామని ప్రయాణికులు తెలిపారు. బస్సులు వస్తాయో రావో చెప్పేందుకు ఆర్టీసీ కంట్రోలర్ కూడా లేడని, బస్సులు రాకపోకలు తెలిపే డిస్‌ప్లే బోర్డులు కూడా లేవని తెలిపారు. నిర్ణీత సమయాల్లో బస్సులు నడిపి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమగ్ర శిక్ష అధికారులకు సక్రమంగా జీతాలు చెల్లించాలి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించాలని ముస్లిం మైనారిటీ నాయకుడు సదరుద్దీన్ ఖురేషి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నాలుగైదు నెలలుగా సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు అందడం లేదన్నారు. బడ్జెట్‌తో నిమిత్తం లేకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు అందించాలన్నారు.

ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

అవనిగడ్డ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : మే 2న అమరావతిలో జరుగనున్న మోదీ పర్యటనను విజయవంతం చేయాలని మండల టీడీపీ నేతలు విజ్ఞప్తి చేశారు. మండల టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు యాసం చిట్టిబాబు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అమరావతి నిర్మాణమే రాష్ట్ర ప్రగతికి సోపానమని, గడిచిన ఐదేళ్లలో అమరావతి పనులు అటకెక్కగా, చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే అమరావతి పునఃనిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. మోదీ పాల్గొనే సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు దాసినేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు లింగం బాబురావు, విశ్వనాథుని మురళీ మోహనరావు, అడపా వెంకటేశ్వరరావు, పుల్లగోరు రాజేంద్ర పాల్గొన్నారు.

అవనిగడ్డ రూరల్ : అమరావతి పునః నిర్మాణానికి విచ్చేస్తున్న ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని బీజేపీ నేతలు కోరారు. అవనిగడ్డలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు భోగాది చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ అమరావతితోపాటు నాగాయలంక మండలంలోని గుల్లలమోద క్షిపణి పరీక్షా కేంద్ర పనులను వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని తెలిపారు. దివిసీమ రూపురేఖలు మార్చే విధంగా క్షిపణి పరీక్షా కేంద్రం పనులు జరుగుతాయని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షురాలు బచ్చు విజయలక్ష్మి, చిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక :** అమరావతి పునః ప్రారంభానికి రానున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజవయవంతం చేయాలని తహసీల్దార్ ఎం.హరనాథ్ ఆయా శాఖల అధికారులను కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు బుక్ కీపర్స్ సీసీలకు, ఉపాధి సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. జన సమీకరణకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈవోపీఆర్డీ కె.అప్పల నరసమ్మ, ఉపాధి పథకం ఏపీవో టి.ముత్యాలు, వెలుగు ఏపీఎం కె.వై.దాస్, ఆరోగ్య శాఖ వైద్యులు రాజేశ్వరరావు, ఇంద్రకుమార్, శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. **కోడూరు :** ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ విజయవంతానికి కృషి చేయాలని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మర్రె గంగయ్య కోరారు. పార్టీ కార్యాలయంలో జనసేన నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండలం నుంచి ఐదు బస్సులు ఏర్పాటు చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు సభకు హాజరయ్యేలా చూడాలన్నారు. నేతలు కోట రాంబాబు, తోట సోమశేఖర్, జరుగు పోతురాజు, బచ్చు వెంకటేష్, పూతబోయిన కరుణ కుమార్, పూతబోయిన సాయిబాబు, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్, జరుగు ఆదినారాయణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.




టీడీపీ నేతల సాయం

ఘంటసాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : వీరమాచినేనిపాలెంకు చెందిన కుంపటి కోటేశ్వరరావు అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలు కోటేశ్వరరావును మంగళవారం పరామర్శించి, వైద్యం నిమిత్తం ఆర్థిక సాయమందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, ఎంపీటీసీ సభ్యుడు సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, టీడీపీ నేతలు దాసం రామకృష్ణ, కటారి తాతయ్య, అట్లూరి అప్పారావు, శ్రీనివాస్, జనసేన నేతలు కొండవీటి నాని తదితరులు పాల్గొన్నారు.



పులిగడ్డ సర్పంచ్‌కు సత్కారం

అవనిగడ్డ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : గౌరవ డాక్టరేట్ పొందిన పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్‌ను పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ ఉద్యోగులు మంగళవారం ఘనంగా సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి బి.అనిత, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వార్డుసభ్యులు, సచివాలయ సిబ్బం ది, గ్రామస్థులు పాల్గొన్నారు. కాగా, పులిగడ్డ పంచాయతీలోని సంపద సృష్టి కేంద్రం ద్వారా తయారైన వర్మీ కంపోస్టును ఎంపీటీసీ సభ్యుడు పులిగడ్డ పిచ్చేశ్వరరావు రూ.1000 లతో కొనుగోలు చేశారు. సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, కార్యదర్శి అనిత ఆయనకు వర్మీ కంపోస్టును అందజేశారు.



వైభవంగా గంగానమ్మ నెల జాతర

కోడూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కోడూరులో కొలువై భక్తులచే విశేష పూజలందుకుంటున్న గంగానమ్మ అమ్మవారి నెల జాతర మంగళవారం వైభవంగా జరిగింగి. వేకువజాము నుంచే మహిళలు పాలపొంగళ్లు పొంగించి అమ్మవారికి సమర్పించారు. డప్పువాయిద్యాల నడుమ వాహనాలను ఆలయం చుట్టూ తిప్పుకొని అమ్మవారిని దర్శించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. జాతర నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మకర్త కోట యుగంధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయాలి : టీపీవో

పెడన, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని తూర్పుతెలుగుపాలెం, రాజీవ్‌నగర్‌కాలనీలలోని కొన్ని ప్రాంతాలను మునిసిపల్ ప్లాన్ అప్రూవల్ కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని టీపీవో పి. సుజనకుమారి తెలిపారు.

నోటిఫికేషన్‌ను మంగళవారం మునిసిపల్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ఇచ్చామన్నారు. తూర్పుతెలుగుపాలెం, రాజీవ్‌నగర్ కాలనీలలోని కొన్ని ప్రాంతాల లను ప్లానింగ్ ఉన్నతాధికారులచే అప్రూవల్ చేయబడి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలల్లో రోడ్ల విస్తరణ, బిల్డింగ్ నిర్మాణాలకు సంబంధించిన సదరు నోటిఫికేషన్‌పై అభ్యంతరాలుంటే పెడన మునిసిపల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఏడు రోజుల్లో ఫిర్యాదు చేయాలన్నారు.

పెడన కౌన్సిల్ అత్యవసర సమావేశం నేడు

పెడన, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పెడన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని కమిషనర్ ఎం. గోపాలరావు తెలిపారు. చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండాలోని 27 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కృష్ణా వర్సిటీలో క్యాంపస్ ఇంటర్వ్యూ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా విశ్వవిద్యాలయంలో క్యూఐఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 20 మంది హాజరు కాగా, వారిలో ఆరుగురు ఉద్యోగాలకు ఎంపిక య్యారు. రెక్టార్ ఎం.వి.బసవేశ్వరరావు ఇంట ర్వ్యూలను ప్రారంభించారు. ఇంజనీరింగ్ డీన్ వై.కె. సుందరకృష్ణ, ప్లేస్‌మెంట్ విభాగం సమన్వయ కర్త డాక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని వివిధ గ్రంథాలయాల్లో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. రంగు కాగితాలతో బొమ్మల తయారీపై శిక్షణ ఇచ్చారు. **ఘంటసాల :** కొడాలి, శ్రీకాకుళం గ్రామాల్లో ఉన్న గ్రం థాలయాల వద్ద విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి శరత్‌కుమార్, సుబ్బారావు, డి.సుజాత పర్యవేక్షించారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ శాఖా గ్రంథాలయంలో రెండో రోజైన మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనం, పాటలు నేర్పించటంతోపాటు కథలు చెప్పటం, రాయటంపై శిక్షణ ఇచ్చారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కరుణశ్రీ, ఉపాధ్యాయులు ఏ.సౌజన్య, ఆకాంక్ష, గ్రంథాలయాధికారి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



పెడన టీడీపీ కార్యాలయంలో కాగితకు నివాళులర్పిస్తున్న నాయకులు

కాగిత వెంకట్రావుకు ఘననివాళి

పెడన, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాగిత వెంకట్రావు ఎంతో కృషి చేశారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ చీఫ్ విప్, టీటీడీ మాజీ స్వర్గీయ కాగిత వెంకట్రావు వర్ధంతి తోటమూలలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, పామర్తి వెంకటేశ్వరరావు, కొల్లు చినబాబు, మురాల ఫణికుమార్, బొల్లా నాగేశ్వరరావు, హమీదుల్లా తదితరులు పాల్గొన్నారు. కాగిత వెంకట్రావు వర్ధంతిని పురస్కరించుకుని మేమున్నాం సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుక్కల సత్యనారాయణ మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. సేవా సంస్థ చైర్మన్ పీఠం శ్రీనివాస్, పట్టణ టీడీపీ నాయకులు వహబ్ ఖాన్, కమ్మగంటి బాబు, శివానంద పాల్గొన్నారు.



నాగేశ్వరరావుపేటలో...

బంటుమిల్లి : మాజీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు వర్ధంతిని మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. నాగేశ్వరరావుపేటలో కాగిత వెంకట్రావు చిత్రపటానికి ఆయన తనయుడు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాగేశ్వరరావుపేట రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.